


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 217 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 15 డిసెంబర్ 2025 | వెల : 4/-


## నీకు వెన్నుపోటు ఖాయం..
# జాగ్రత్త కేసీఆర్

- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- సోషల్ మీడియాను కేటీఆర్ మ్యానేజ్ చేస్తున్నారు..
- బీఆర్ఎస్‌కు ఫ్యూచర్ ఉంటే కవిత ఎందుకు బయటకు వచ్చేది
- బీజేపీ తెలంగాణలో ఎప్పటికీ అధికారంలోకి రాదు.. వారు కలలు కంటున్నారు
- డీసీసీ పదవుల్లో బీసీలకు ప్రాధాన్యం..
- మా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారు..



ఢిల్లీ

మాజీ మంత్రి హరీశ్‌రావుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్‌రావుతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చాలా జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. ఏ క్షణంలోనైనా హరీశ్‌రావు వెన్నుపోటు పొడుస్తారని.. ఈ విషయంలో కేసీఆర్ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరికైనా సీఎం కావాలని ఉంటుంది కదా అని (హరీశ్‌రావును ఉద్దేశించి) విమర్శలు గుప్పించారు మహేశ్ - మిగతా3లో



## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్

- బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నితిన్ నబీన్ నియామకం
- నియామకాన్ని ఖరారు చేసిన బీజేపీ పార్లమెంటరీ బోర్డు
- ప్రస్తుతం బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నితిన్
- వెంటనే నియామకం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసిన పార్టీ
- జేపీ నడ్డా పదవీకాలం ముగియడంతో పార్టీలో మార్పులు
- ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అనుభవజ్ఞుడైన నేత

# రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కుట్ర

- రాజ్యాంగాన్ని రద్దు చేయాలని బీజేపీ చూస్తోంది
- కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది
- ఓట్ చోరీ, ఎస్ఐఆర్ ద్వారా అక్రమంగా గెలవాలని బీజేపీ చూస్తోంది
- దిల్లీలో 'ఓట్ చోర్- గద్దీ ఛోడ్' పేరుతో కాంగ్రెస్ పార్టీ మహా ర్యాలీ
- ధర్నాలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- రాహుల్ గాంధీ చేసే పోరాటంలో తెలంగాణ సిద్ధంగా ఉంది
- రామ్‌లీలా మైదానంలో సీఎం రేవంత్ రెడ్డి ఉద్వేగభరిత ప్రసంగం
- బీజేపీ, ఎన్నికల సంఘం (ఈసీ)పై తీవ్ర విమర్శలు
- దళితులు, ఆదివాసులు, మైనారిటీలు, పేదల ఓటు హక్కును లాగేసుకోవాలని ప్రయత్నం



హైదరాబాద్

రాజ్యాంగాన్ని రద్దు చేయాలని బీజేపీ చూస్తోందని, కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'ఓట్ చోర్-గద్దీ ఛోడ్' పేరుతో దిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ మహా ధర్నా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు పలువురు ముఖ్య నేతలు హాజరయ్యారు. తెలంగాణ నుంచి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రసంగించారు. 'మహాత్మా గాంధీ, అంబేడ్కర్ రాజ్యాంగ రచన టైంలో రాజ్యాంగ సభలో దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, పేదలకు ఓటు హక్కు విషయమై చర్చిస్తున్నప్పుడు ఆరెస్సెస్ సిద్ధాంతకర్త ఎం.ఎస్ గోల్వాల్కర్ తదితరులు వారికి ఓటు హక్కు ఇవ్వొద్దన్నారని తెలిపారు. కానీ గాంధీ, అంబేడ్కర్ వారికి ఓటు హక్కు కల్పించినందున ఈ దేశంలో ప్రభుత్వం ఏర్పాటులో వాళ్లు కూడా భాగస్వాములవుతున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్, గోల్వాల్కర్ భావజాలంతో ఉన్న నరేంద్ర మోదీ, అమిత్ షా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత వారి - మిగతా3లో

## కేంద్రం,ఈసీపై రాహుల్ గాంధీ ఆగ్రహం


- 'ఈసీ బీజేపీ కుమ్మక్కయ్యి వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తున్నారు
- ఓట్ చోరీపై దేశ వ్యాప్తంగా 5.5కోట్ల మందికి పైగా సంతకాలు సేకరించాం
- ఓట్‌చోరీపై అందరూ ఏకమవ్వాలి
- ఓటర్ల జాబితాలో బోగస్ ఓట్లు జోడించారు




## ఓట్ చోరీ ద్రోహులను గద్దె దింపాలి

- ఓట్ చోరీకి పాల్పడేవారు ద్రోహులు
- ఓటింగ్ హక్కులను, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే అలాంటి వారిని అధికారం నుంచి తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది
- కాంగ్రెస్ పార్టీ ఒక్కటే దేశాన్ని కాపాడగలదు
- సమష్టిగా కాంగ్రెస్ సిద్ధాంతాన్ని బలపరచాల్సిన బాధ్యత దేశ ప్రజలందరిపైనా ఉంది
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే





## ఆస్ట్రేలియాలో ఉగ్రదాడి..

- షూటర్‌ను ఒంటిచేత్తో ఎదుర్కొన్న సామాన్యుడు...
- ఆస్ట్రేలియా బాండీ బీచ్‌లో ఉగ్రవాదుల కాల్పుల కలకలం
- 10 మంది మృతి, 29 మందికి తీవ్ర గాయాలు
- తుపాకీతో కాల్పులు జరుపుతున్న షూటర్‌ను అడ్డుకున్న సామాన్య పౌరుడు
- యూదుల పండుగను లక్ష్యంగా చేసుకుని దాడి జరిగిందని ప్రకటన



కాంగ్రెస్ గుండాల్లారా

## తస్మాత్ జాగ్రత్త

- మా సహనాన్ని పరీక్షించవద్దు.. కేటీఆర్ వార్నింగ్
- కేసీఆర్ పదేళ్ల ప్రభుత్వంలో తుంగతుర్తిలో శాంతి వెల్లివిరిసింది
- అందరి సంతోషం కోసం కలిసి పనిచేశాం
- పేదల కడుపు నింపడం కోసం పనిచేశాం
- కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు
- పంచాయతీ ఎన్నికలకే ఇంతగా ఎందుకు భయపడుతున్నారు.

# రెండో విడతలోనూ కాంగ్రెస్ హవా

- వెయ్యికి పైగా స్థానాల్లో పాగా
- రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో సత్తాచాటుతున్న కాంగ్రెస్ మద్దతుదారులు
- కాంగ్రెస్ తర్వాత రెండోస్థానంలో కొనసాగుతున్న బీఆర్ఎస్ మద్దతుదారులు
- రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 85.86 శాతం పోలింగ్
- 3 గంటల నుంచి వెలువడుతున్న ఫలితాలు
- ఒక్కోక్కటిగా వెలువడుతున్న ఫలితాలు
- ఓటేసిన పలువురు ప్రజాప్రతినిధులు



హైదరాబాద్

తెలంగాణలో గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. ఇప్పటివరకు ప్రకటించిన ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 1362కు పైగా సర్పంచి స్థానాల్లో విజయాలను తమ ఖాతాలో వేసుకున్నారు. భారత రాష్ట్ర సమితి మద్దతుదారులు 652, బీజేపీ మద్దతుదారులు 171 స్థానాల్లో గెలుపొందారు. 385 స్థానాల్లో ఇతరులు విజయం సాధించారు. రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 85.86 శాతం పోలింగ్ నమోదైంది. రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో 3,911 సర్పంచ్, 29,917 వార్డు స్థానాలకు పోలింగ్ జరిగింది. ఎన్నికల అధికారులు మధ్యాహ్నం 2 గంటల నుంచి గ్రామ పంచాయతీల్లో ఓట్ల లెక్కింపును చెపట్టారు. దీంతో మధ్యాహ్నం 3 గంటల నుంచి ఎన్నికల ఫలితాలు - మిగతా3లో



## ఢిల్లీని పెళ్లిపిల్లను చేస్తాం

- పాకిస్తాన్ ఉగ్రవాది నోటి దురుసు!
- లష్కరే వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్‌కు అబ్దుల్ రవూఫ్ అత్యంత సన్నిహితుడు
- జమ్ముకశ్మీర్‌లో పోరాటం ముగియలేదు
- వివాదం మరింత తీవ్రమవుతుంది

# బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్

భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో కీలక నియామకం జరిగింది. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బీహార్ మంత్రి నితిన్ నబీన్‌ను నియమిస్తూ బీజేపీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పార్టీ ఆదివారం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ పార్లమెంటరీ బోర్డు ఈ నియామకానికి ఆమోదం తెలిపిందని ఆయన పేర్కొన్నారు. “బీజేపీ పార్లమెంటరీ బోర్డు, బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నితిన్ నబీన్‌ను పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించింది” అని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ప్రస్తుతం నితిన్ నబీన్ బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇప్పుడు ఆయనకు జాతీయ స్థాయిలో పార్టీ బాధ్యతలు అప్పగించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో ఈ నియామకం ముఖ్యమైనదిగా భావిస్తున్నారు.

ఇప్పటివరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా కేంద్రమంత్రి జేపీ నడ్డా కొనసాగిన సంగతి తెలిసిందే.

**ఎవరీ నితిన్ నబీన్?**



నితిన్ నబిన్ బీహార్ రాష్ట్రానికి చెందిన ఒక అనుభవజ్ఞుడైన బీజేపీ నేత. రాష్ట్ర రాజకీయాల్లో ఆయన ఒక ముఖ్యమైన వ్యక్తిగా గుర్తింపు పొందారు. పాట్నాలో జన్మించిన ఆయన, దివంగత బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే నబిన్ కిశోర్ ప్రసాద్ సిన్హా కుమారుడు. తండ్రి రాజకీయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని నితిన్ నబిన్ క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించారు.

నితిన్ నబిన్ ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి తన సత్తా చాటారు. తన తండ్రి మరణం తర్వాత 2006లో పాట్నా వెస్ట్ నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికలో తొలిసారిగా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఆ తర్వాత బంకీపూర్ నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగుసార్లు - 2010, 2015, 2020, 2025 ఎన్నికల్లో విజయదుందుభి మోగించారు. ముఖ్యంగా 2020 అసెంబ్లీ ఎన్నికల్లో, నటుడు, రాజకీయ నాయకుడైన శత్రుఘ్న సిన్హా కుమారుడు లవ్ సిన్హాపై భారీ మెజార్టీతో గెలిచి జాతీయ స్థాయిలో వార్తల్లో నిలిచారు.

ఇటీవల ముగిసిన 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఆయన తన సమీప ప్రత్యర్థిపై 51,000 ఓట్లకు పైగా భారీ ఆధిక్యంతో మరోసారి ఘన విజయం సాధించారు. ప్రస్తుతం ఆయన నితీశ్ కుమార్ నేతృత్వంలోని బీహార్ ప్రభుత్వంలో రోడ్డు నిర్మాణ శాఖ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో బలమైన నేతగా, ఎన్నికల్లో వరుస విజయాలు సాధించిన వ్యక్తిగా నితిన్ నబిన్‌కు మంచి పేరుంది. ఇప్పుడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితుడు కావడంతో, ఆయన రాజకీయ ప్రస్థానంలో ఇది ఒక కీలక మలుపుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఆస్ట్రేలియాలో ఉగ్రదాడి..

ఆస్ట్రేలియాలోని సిడ్నీలో దారుణమైన ఉగ్రదాడి చోటుచేసుకుంది. ప్రఖ్యాత బాండీ బీచ్‌లో ఉగ్రవాదులు జరిపిన విచక్షణారహిత కాల్పుల్లో 10 మంది ప్రాణాలు కోల్పోగా, 29 మంది గాయపడ్డారు. ఈ భయానక ఘటనలో ఓ సామాన్య పౌరుడు చూపిన అసమాన ధైర్యం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ప్రాణాలకు తెగించి, ఓ ఉగ్రవాదిపైకి దూసుకెళ్లి అతని చేతిలోని షాట్‌గన్‌ను లాక్కున్నాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఫుట్‌పాత్‌పై నిలబడి ఓ దుండగుడు కాల్పులు జరుపుతుండగా, సమీపంలో కారు వెనుక నక్కిన ఓ వ్యక్తి ఒక్కసారిగా అతనిపైకి దూకాడు. ఇద్దరి మధ్య జరిగిన పెనుగులాటలో ఉగ్రవాది చేతిలోని గన్‌ను లాక్కుని, అతడిని కిందపడేశాడు. ఆ గన్‌ను దుండగుడికి ఎక్కుపెట్టడంతో అతను వెనక్కి తగ్గాడు. అనంతరం ఆ వ్యక్తి తుపాకీని ఓ చెట్టుకు ఆనించి, తాను దుండగుడ్ని కాదు అని పోలీసులు గుర్తించేలా శాంతియుతంగా చేతులు పైకెత్తాడు. ఆదివారం సాయంత్రం యూదుల ‘హనుక్కా’ పండుగ వేడుకలు జరుగుతున్న ప్రదేశంలో ఈ దాడి జరిగింది. దీనిని ఉగ్రవాద చర్యగా అధికారులు ప్రకటించారు. ఈ దాడిని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ తీవ్రంగా ఖండించారు. “యూదుల పండుగ రోజున వారిని లక్ష్యంగా చేసుకుని చేసిన క్రూరమైన దాడి ఇది. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి ఇతరులను కాపాడిన సామాన్యులు నిజమైన హీరోలు. వారి ధైర్యం ఎన్నో ప్రాణాలను నిలబెట్టింది” అని ఆయన అన్నారు. ఈ దాడిలో ఇద్దరు దుండగులు పాల్గొన్నట్లు పోలీసులు నిర్ధారించారు. వారిలో ఒకరిని కాల్చి చంపగా, మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మూడో వ్యక్తి ప్రమేయంపైనా పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనపై న్యూ సౌత్ వేల్స్ ప్రీమియర్ క్రిస్ మిన్స్ స్పందిస్తూ, “ఈ విషాదంలో కూడా అద్భుతమైన ధైర్యాన్ని ప్రదర్శించే సామాన్యులు మన మధ్య ఉన్నారనడానికి ఇదే నిదర్శనం” అని పేర్కొన్నారు.

**ఆస్ట్రేలియాలో ఉగ్రదాడి.. భారత్‌లో ‘హై అలర్ట్’**

భారత్‌లోని పలు ప్రధాన నగరాల్లో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరికలు



జారీ చేశాయి. దేశంలో యూదుల్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాద సంస్థలు దాడులు చేయొచ్చని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఢిల్లీ, బెంగళూరు, ముంబై నగరాల్లో హై-అలర్ట్ జారీ చేశారు. ఇంటెలిజెన్స్ సమాచారం ప్రకారం.. ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో ప్రముఖ పర్యాటక ప్రదేశమైన బాండి బీచ్‌లో ఆదివారం సాయంత్రం 6.30 (స్థానిక కాలమానం ప్రకారం) గంటలకు కాల్పులు చోటు చేసుకొన్నాయి. ఈ కాల్పుల్లో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో ఇవాల్టి నుంచి ప్రారంభమైన యూదుల పండుగ హనుక్కా సందర్భంగా ఉగ్రవాదులు పెద్ద దాడులు చేయాలని యోచిస్తున్నట్లు భారత్‌లోని ఇంటెలిజెన్స్ వర్గాలకు సమాచారం అందింది. యూదుల ప్రార్థనా మందిరాలు, కమ్యూనిటీ సెంటర్లు, ఇజ్రాయెల్‌కు సంబంధించిన సంస్థల్ని ఉగ్రవాదులు ఎంపిక చేసుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు.

**హనుక్కా పండుగ ఎప్పుడు?**

యూదులు ఘనంగా జరుపుకునే ఎనిమిది రోజుల పండుగ హనుక్కా. ఈ పండుగ డిసెంబర్ 14 నుండి ప్రారంభమైంది. ఈ పండుగ సమయంలో యూదులు పెద్ద సంఖ్యలో ప్రార్థనలు, వేడుకలు నిర్వహిస్తారు. అందువల్లే పండుగ పర్వదినాన భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

**ఏ నగరాలు ప్రధాన టార్గెట్?**

ఇంటెలిజెన్స్ నివేదికల ప్రకారం యూదు సంస్థలు, ప్రార్థనా మందిరాలు, కమ్యూనిటీ సెంటర్ల వద్ద భద్రత పెంచారు. విదేశీ పర్యాటకులు, ముఖ్యంగా ఇజ్రాయెల్ పౌరుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. కేంద్రం, రాష్ట్రాలు, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.

**ఆస్ట్రేలియా బీచ్ లో కాల్పుల ఘటనను తీవ్రంగా ఖండించిన ప్రధాని మోదీ**

ఆస్ట్రేలియాలోని సిడ్నీలో గల ప్రఖ్యాత బాండీ బీచ్‌లో ఘోర ఉగ్రదాడి జరిగింది. యూదుల పండుగ అయిన ‘హనుక్కా’ తొలిరోజు వేడుకలు జరుపుకుంటున్న వారిపై దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఆదివారం జరిగిన ఈ ఘటనలో ఒక ఉగ్రవాదితో సహా 12 మంది మృతి చెందగా, ఇద్దరు పోలీసులతో కలిపి 29 మంది గాయపడ్డారు. ఈ దాడిని భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనను న్యూ సౌత్ వేల్స్ పోలీసులు ఉగ్రవాద చర్యగా ప్రకటించారు. దాడికి పాల్పడిన వారిలో ఒకరిని సిడ్నీకి చెందిన నవీద్ అక్రమ్‌గా గుర్తించినట్లు ఆస్ట్రేలియన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (ఏబీసీ) న్యూస్ తెలిపింది. ప్రస్తుతం ఇద్దరు అనుమానితులు పోలీసుల అదుపులో ఉన్నారు. ఆ ప్రాంతంలో ఇంకా పోలీస్ ఆపరేషన్ కొనసాగుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ దాడిపై ప్రధాని మోదీ ‘ఎక్స్’ వేదికగా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. “ఆస్ట్రేలియాలోని బాండి బీచ్ వద్ద, యూదుల పండుగ అయిన హనుక్కా తొలిరోజు వేడుకలు జరుపుకుంటున్న వారిని లక్ష్యంగా చేసుకుని ఈరోజు జరిగిన ఘోర ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. భారత ప్రజల తరపున, ఈ దాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ విషాద సమయంలో ఆస్ట్రేలియా ప్రజలకు మేం అండగా ఉంటాం. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించని భారతదేశం, అన్ని రూపాల్లోని ఉగ్రవాదంపై జరిగే పోరాటానికి సంపూర్ణంగా మద్దతు ఇస్తుంది” అని ట్వీట్ చేశారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ దీనిని విధ్వంసకర ఉగ్రవాద చర్యగా అభివర్ణించారు. ఇది జాతి విద్వేషంతో యూదు సమాజంపై చేసిన దాడి అని, ప్రతి ఆస్ట్రేలియన్‌పై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. దేశంలో ఇలాంటి ద్వేషానికి, హింసకు తావులేదని, బాధ్యులైన వారిని కఠినంగా శిక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# తరలిపోనున్న ‘తీహార్’.. ఎక్కడకి? ఎందుకు?

తీహార్ జైలు.. దీనిని అధికారికంగా తీహార్ కారాగార ప్రాంగణం అని పిలుస్తారు. ఇది దక్షిణ ఆసియాలోనే అతిపెద్ద కారాగారంగా ప్రసిద్ధి చెందింది. ఢిల్లీలోని ఈ జైలు.. ఖైదీల సంస్కరణ నిలయంగానూ ప్రసిద్ధి చెందింది. ఐపీఎస్ అధికారి కిరణ్ బేడీ హయాంలో దీనికి ‘తీహార్ ఆశ్రమం’ అనే పేరు కూడా వచ్చింది. ఇక్కడ కరుడుగట్టిన నేరస్తులు మొదలుకొని, పేరుపొందిన రాజకీయ నేతలు, పారిశ్రామికవేత్తల వరకు పలువురు నేరస్తులు శిక్షలు అనుభవిస్తుంటారు. ఖైదీలకు వృత్తి విద్య, ఆధ్యాత్మిక శిక్షణ, యోగా, తీహార్ బ్రాండ్ కింద వివిధ ఉత్పత్తులను తయారుచేసే అవకాశాలు కల్పిస్తుంటారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన తీహర్ జైలు త్వరలో తరలిపోతున్నదనే వార్త చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా తాజాగా నగరంలోని తీహార్ జైలును ఢిల్లీ శివార్లకు తరలించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిపారు. మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో భాగంగా ఈ దిశగా ఆలోచిస్తున్నట్లు తెలిపారు.

**తీహార్ గ్రామంలో..**

తీహార్ జైలు అనేది కేవలం ఒకే భవనం కాదు. పలు కేంద్ర జైళ్లతో కూడిన ఒక అతిపెద్ద సముదాయం. అధికారికంగా దీనిని ‘తీహార్ జైళ్లు’ అని పిలుస్తారు. ఇది పశ్చిమ న్యూఢిల్లీలోని తీహార్ గ్రామంలో 1958లో నెలకొల్పారు. తొలుత ఈ కేంద్ర జైలు 1,273 మంది ఖైదీలను ఉంచే సామర్థ్యంతో ప్రారంభమైంది. జైలు పరిపాలనా నియంత్రణ మొదట్లో పంజాబ్ ప్రభుత్వం ఆధీనంలో ఉండేది. ఆ తర్వాత 1966లో ఢిల్లీ పరిపాలనకు జైలు బదిలీ అయ్యింది. తీహార్ జైలు ప్రస్తుతం దేశంలోనే అతిపెద్ద జైలుగా పేరొందడంతో పాటు ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే జైలు వ్యవస్థలలో ఒకటిగా నిలిచింది.

**సామర్థ్యానికి మించి..**

కాలక్రమేణా తీహార్ జైలు సముదాయం భారీగా విస్తరించింది




ప్రస్తుతం ఇందులో 10 వేర్వేరు కేంద్ర జైళ్లు (%జజీ%-1 నుండి %జజీ%-10 వరకు) ఉన్నాయి. ఈ జైలు అధికారికంగా దాదాపు 10,000 మంది ఖైదీలను ఉంచే సామర్థ్యాన్ని కలిగి ఉన్నప్పటికీ, దీనిలో సామర్థ్యానికి మించి 15,000 నుండి 19,000 మంది ఖైదీలు ఉంటుంటారు. ఈ అధిక రద్దీ తీహార్ జైలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో ఒకటి. ఈ సముదాయం శిక్ష పడిన ఖైదీలు, విచారణలో ఉన్న ఖైదీలు మహిళా ఖైదీల కోసం ప్రత్యేక విభాగాలు ఉన్నాయి.

**కిరణ్ బేడీ సంస్కరణలతో..**

1990లలో కిరణ్ బేడీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (జైళ్లు)గా పనిచేసిన సమయంలో తీహార్ జైలు ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఆమె నాయకత్వంలో జైలులో పలు మానవతా సంస్కరణలు ప్రవేశపెట్టారు. వీటిలో ఖైదీల కోసం ధ్యానం, యోగా, వృత్తిపరమైన శిక్షణ, విద్యా కార్యక్రమాలు ప్రధానమైనవి. ఈ సంస్కరణలు జైలు వాతావరణాన్ని మెరుగుపరచడంలో, ఖైదీలలో సానుకూల మార్పులు తీసుకురావడంలో సహాయపడ్డాయి. ఈ సంక్షేమ కార్యక్రమాల కారణంగా తీహార్ జైలు కేవలం ఖైదీలను నిర్బంధించే స్థలంగానే కాకుండా, సంస్కరణల కేంద్రంగా కూడా పేరు పొందింది.

**హింస, గ్యాంగ్ వార్ ఘటనలతో..**

తీహార్ జైలును తరలించడానికి ఇక్కడ పెరుగుతున్న ఖైదీల సంఖ్య, భద్రతా సమస్యలు ప్రధాన కారణాలుగా నిలిచాయి. సుమారు 10 వేల మంది ఖైదీలను ఉంచే సామర్థ్యం ఉన్న జైలులో ప్రస్తుతం 19 వేల మందికి పైగా ఖైదీలు ఉండటంతో భద్రత, నిర్వహణ సమస్యలు తలెత్తుతున్నాయి. అలాగే ఈ జైలు నివాస ప్రాంతాలకు దగ్గరగా (తిలక్‌నగర్, హరినగర్ వంటి జనావాసాలకు సమీపంలో) ఉండటం వల్ల, చుట్టుపక్కల ప్రజల భద్రత, రక్షణ కోసం దీనిని నరేలా వంటి నగర శివారు ప్రాంతాలకు తరలించాలని ఢిల్లీ ప్రభుత్వం యోచిస్తున్నది. ఇటీవల జైలులో ఖైదీల మధ్య హింస, గ్యాంగ్ వార్ లాంటి సంఘటనలు పెరగడం కూడా ఈ యోచనకు ఒక కారణంగా కనిపిస్తోంది.

## మరోసారి నోరు జారిన మంత్రి.. లబ్ధిపొందే మహిళలు సీఎం సభలకు రావాలని డిమాండ్



**భోపాల్:** ఒక మంత్రి మరోసారి నోరుజారారు. ప్రభుత్వ పథకం లబ్ధిపొందే మహిళలు సీఎం బహిరంగ సభలకు రావాలని డిమాండ్ చేశారు. లేకపోతే వారు పొందే లబ్ధిని ఆపేస్తామని హెచ్చరించారు. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. ఆ రాష్ట్ర మంత్రి, రత్లాం జిల్లా ఇన్‌చార్జ్ విజయ్ షా వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. రత్లాంలో జరిగిన జిల్లా అభివృద్ధి సలహా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలో లాడ్లీ బెహ్నా లబ్ధిదారుల సంఖ్య గురించి మహిళా, శిశు అభివృద్ధి శాఖ అధికారులను మంత్రి విజయ్ షా అడిగారు. రత్లాం జిల్లాలో సుమారు 2.5 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారని అధికారులు ఆయనకు చెప్పారు. కాగా, మంత్రి విజయ్ షా దీనిపై స్పందించారు. ముఖ్యమంత్రి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున 2.5 లక్షల మంది లబ్ధిదారుల్లో కనీసం 50,000 మంది మహిళలు గౌరవం చూపించడానికి ముందుకు రావాలని అన్నారు. ‘ప్రభుత్వం నెలకు రూ. 1,500 చొప్పున కోట్ల రూపాయలు ఇస్తోంది. కాబట్టి కనీసం రెండు సంవత్సరాలకు ఒకసారి ధన్యవాదాలు చెప్పడం తప్పనిసరి. మేం ఆహారాన్ని ఏర్పాటు చేస్తాం. సభలకు రాని మహిళలకు ఏమి జరుగుతుందో చూద్దాం’ అని హెచ్చరించారు. ‘ఎవరికైనా ఆధార్ లింక్ చేయకపోతే, వారి దరఖాస్తు నిలిచిపోతుంది. అంటే అది స్వయంచాలకంగా ఆగిపోతుంది. అప్పుడు అందరూ వస్తారు’ అని ఆయన అన్నారు. దీంతో సమావేశంలో పాల్గొన్న అధికారులు ఇది విని షాక్ అయ్యారు. ఆ రాష్ట్రంలోని ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా మంత్రి విజయ్ షా వ్యాఖ్యలపై మండిపడింది.

## కేంద్రం,ఈసీపై రాహుల్ గాంధీ ఆగ్రహం

**ఢిల్లీ:** ప్రతిపక్షాలకు మద్దతు ఇచ్చే ఓటర్లను ఓటర్ల జాబితానుంచి తొలగిస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. ఆదివారం ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో ఓట్ చోర్, గద్దీ ఛోడ్ ర్యాలీలో రాహుల్‌గాంధీ ప్రసంగించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ‘ఈసీ బీజేపీ కుమ్మక్కయ్యి వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తున్నారు. ఓట్ చోరీపై దేశ వ్యాప్తంగా 5.5కోట్ల మందికి పైగా సంతకాలు సేకరించాం. ఓట్‌చోరీపై అందరూ ఏకమవ్వాలి. ఓటర్ల జాబితాలో బోగస్ ఓట్లు జోడించారు. ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలకు పాల్పడుతున్నారు. ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత,నిష్పక్షపాతం ఉండాలి. కానీ ఇక్కడ అలా లేదు. అందుకే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాటం చేస్తున్నాం. ఈ పోరాటానికి మీ అందరి మద్దతు కావాలి’అని రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు.

## ‘ఢిల్లీని పెళ్లిపిల్లను చేస్తాం’

పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ మరోసారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. ఢిల్లీని పెళ్లిపిల్లను చేస్తామని అన్నాడు. ఢిల్లీని ఆక్రమిస్తాం అనే అర్థం వచ్చేలా ఈ వ్యాఖ్య చేశాడు. అదేవిధంగా భారత వైమానిక దళంపై కూడా ఆ ఉగ్రవాది నోరుపారేసుకున్నాడు. లష్కరే వ్యవస్థాపకుడు హఫీజ్ సయీద్‌కు అబ్దుల్ రవూఫ్ అత్యంత సన్నిహితుడు. పాకిస్థాన్ ఆర్మీ అతడిని గతంలో సాధారణ పౌరుడిగా, అమాయకుడిగా పేర్కొన్నది. అయితే ఇప్పుడు భారత్‌పై దాడులకు బహిరంగంగా పిలుపునిస్తూ చేసిన వ్యాఖ్యల్లో అతడిలోని ఉగ్ర భావజాలం స్పష్టమవుతున్నది. తాజాగా అతడు మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌లో పోరాటం సమసిపోయిందనే వాదనలను కొట్టిపారేశాడు. జమ్ముకశ్మీర్‌లో పోరాటం ముగియలేదని, వివాదం మరింత తీవ్రమవుతుందని హెచ్చరించాడు. ఎల్ఇటీ సహ వ్యవస్థాపకుడు అబ్దుల్ రెహమాన్ మక్కీని ఉద్దేశిస్తూ.. భారత రాజధానిని స్వాధీనం చేసుకోవడమే తమ గ్రూపు లక్ష్యమన్నాడు. ఈ సందర్భంగా ఢిల్లీని ఆక్రమిస్తామంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశాడు. భారత సైనిక శక్తిపై కూడా రవూఫ్ నోరుపారేసుకున్నాడు. భారత్‌కు చెందిన రఫేల్ యుద్ధవిమానాలు, ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలు, డ్రోన్‌లు అసమర్థమైనవిగా వ్యాఖ్యానించాడు. భారత వైమానిక దళం పాకిస్థాన్ గగనతలంలోకి ప్రవేశించే ధైర్యం చేయదని మేకపోతు గాంభీర్యం ప్రదర్శించాడు. ఇస్లామిక్ దేశాల్లో పాకిస్థాన్ వద్ద మాత్రమే అసలైన అణ్వాయుధాలు ఉన్నాయన్నాడు.

## యూపీ బీజేపీ అధ్యక్షుడిగా.. కేంద్ర సహాయ మంత్రి పంకజ్ చౌదరి

**లక్నో:** కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఉత్తరప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉప ముఖ్యమంత్రులు కేశవ్ ప్రసాద్ మౌర్య, బ్రజేష్ పాఠక్ సమక్షంలో ఈ మేరకు ఆదివారం వెల్లడించారు. పంకజ్ చౌదరికి ఎన్నికల ధృవీకరణ పత్రాన్ని పియూష్ గోయల్ అందజేశారు. కాగా, కేంద్ర సహాయ మంత్రి పంకజ్ చౌదరి శనివారం ఈ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. పోటీలో ఉన్న ఏకైక అభ్యర్థి ఆయనే కావడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఉత్తరప్రదేశ్ బీజేపీ చీఫ్ భూపేంద్ర చౌదరి తన వారసుడికి పార్టీ జెండాను అందజేశారు. మరోవైపు బీజేపీ కొత్తగా ఎన్నుకున్న 120 మంది జాతీయ కౌన్సిల్ సభ్యుల పేర్లను కూడా కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ప్రకటించారు. వీరిలో ప్రధాని మోదీ కూడా ఉన్నారు. వారణాసికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తుండగా, సీఎం యోగి ఆదిత్యనాథ్ గోరఖ్‌పూర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లక్నో నుంచి, కేశవ్ ప్రసాద్ మౌర్య ప్రయాగ్‌రాజ్ నుంచి, బ్రజేష్ పాఠక్ ఉన్నావ్ నుంచి బీజేపీ జాతీయ కౌన్సిల్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## ఓట్ చోరీ ద్రోహులను గద్దె దింపాలి



**న్యూఢిల్లీ:** భారతీయ జనతా పార్టీపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. ఓట్ చోరీకి పాల్పడేవారు ద్రోహులని, ఓటింగ్ హక్కులను, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే అలాంటి వారిని అధికారం నుంచి తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆదివారంనాడు నిర్వహించిన ‘ఓట్ చోర్ గద్దీ ఛోడ్’ మెగా ర్యాలీలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఒక్కటే దేశాన్ని కాపాడగలదని చెప్పారు. సమష్టిగా కాంగ్రెస్ సిద్ధాంతాన్ని బలపరచాల్సిన బాధ్యత దేశ ప్రజలందరిపైనా ఉందని అన్నారు. దేశాన్ని తుదముట్టించడమే ఆర్ఎస్ఎస్ ఐడియాలజీ అని ఖర్గే విమర్శించారు. బెంగళూరులో తన కుమారునికి ఆపరేషన్ జరుగుతున్నప్పటికీ తాను వెళ్లలేదని, ర్యాలీకి హాజరయ్యేందుకు ఇక్కడే ఉండిపోయానని చెప్పారు. 140 కోట్ల ప్రజలను కాపాడటమే తన ప్రాధాన్యతగా భావించినట్టు తెలిపారు. బీజేపీ నేతలు కేవలం డ్రామాలు చేస్తుంటారని, కొందరయితే పార్లమెంటు సమావేశాలప్పుడు, అయిన తర్వాత రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్తుంటారంటూ ప్రశ్నిస్తుంటారని, అయితే పార్లమెంటు సమావేశం జరుగుతున్నప్పుడు మోదీ పార్లమెంటు సెషన్లలో పాల్గొనలేదని, విదేశాలకు వెళ్లారని చెప్పారు. ‘ఓట్ చోరీ తర్వాత వారు అధికారంలో కూర్చున్నాను. ఈ ద్రోహులను అధికారం నుంచి తొలగించాల్సి ఉంది’ అని ఖర్గే తన ప్రసంగంలో పేర్కొన్నారు

# రెబల్ విజేతలపై కాంగ్రెస్ నేతల కన్ను..!!

**కోదాడ :** ఎవరు గెలిస్తే మనకేంటి.. మన దొడ్లో దూరితే చాలు.. అన్న చందగా ఉంది అధికార కాంగ్రెస్ నియోజకవర్గ నేతల పరిస్థితి. సూర్యాపేట జిల్లాలోని కోదాడ, హుజూర్ నగర్, తుంగతుర్తి నియోజకవర్గాలలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక ఆ పార్టీ నేతలకు పెద్ద తలనొప్పిగా మారిందని చెప్పవచ్చు. తొలినుంచి పార్టీకి వెన్నుదన్నుగా ఉన్నవారు.. అధికారం వచ్చిన తర్వాత పార్టీలో ఇబ్బడి ముబ్బడిగా చేరిన నాయకుల మధ్య సర్పంచ్ ఎన్నికలు వివాదానికి తెరతీశాయి. అయితే బీఆర్ఎస్ శ్రేణులు మాత్రం ఈ ఎన్నికల్లో అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధపడటం విశేషం.

తాము బలంగా ఉన్నచోట కాంగ్రెస్ రెబల్ శ్రేణులతో పోటీ చేస్తూ వారు బలంగా ఉన్నచోట బీఆర్ఎస్ మద్దతిస్తుండటం స్పష్టంగా కనిపిస్తుంది.. . కాగా ఈ మూడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు మాత్రం అధికారికంగా గుర్తులు లేకపోవడంతో తాము మద్దతిచ్చిన అభ్యర్థులు ఓడినప్పటికీ గెలిచిన వారు కూడా తమ వారేనని కాంగ్రెస్ కండువాలు కప్పేందుకు సన్నాహాలు చేస్తుండటం రాజకీయ విశ్లేషకులను విస్మయానికి గురిచేస్తుంది. మెజారిటీ గ్రామ పంచాయతీల అభ్యర్థుల ఎంపికలు అధికార పార్టీ అధికార అభ్యర్థులుగా ప్రకటించలేని పరిస్థితి ఏర్పడింది. ఈ పరిణామంలో పార్టీ పరువు దక్కించుకునేందుకు గెలిచిన అభ్యర్థులను తమ పార్టీ ఖాతాలో వేసుకునేందుకు నియోజకవర్గ ముఖ్య నాయకులకు పురమాయించినట్లు తెలుస్తుంది.

గత ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు నానా కష్టాలు పడ్డామని తమ గ్రామాలలో మెజారిటీ వచ్చేందుకు సొంత డబ్బులు ఖర్చు పెట్టామని, అయినప్పటికీ అధికార అభ్యర్థులుగా తమను ప్రకటించలేదని ఈ పరిణామంలో ఆయా గ్రామాలలోని రెబల్ అభ్యర్థులు బీఆర్ఎస్ ఇతరుల



మద్దతుతో లక్షలు ఖర్చు పెట్టి ఎన్నికల బరిలో నిలిచి గెలిచామని ఇప్పుడు పార్టీ కండువా కప్పుకోమంటే ఓట్లు వేసిన ప్రజలకు ఏం సమాధానం చెప్పాలని అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ నిబంధనలను పాటించాల్సిన కోదాడ చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులే విస్మరించి ఒకరు అధికార అభ్యర్థికి వ్యతిరేకంగా రెబెల్ అభ్యర్థిని ఎన్నికల బరిలో నిలిపితే మరొకరు ఏకంగా తన గ్రామంలో పార్టీ అభ్యర్థిని నిలపకుండా టీడీపీ అభ్యర్థిని గెలిపించడం పట్ల నిబద్ధత గల కాంగ్రెస్ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని చోట్ల కష్ట కాలంలో జెండా మోసిన వారిని కాదని ఇటీవల పార్టీలోకి వచ్చిన మోతుబరులకు మద్దతు ఇచ్చిన విషయాన్ని వారు గుర్తు చేశారు. తమ గ్రామాలలో పార్టీ పక్షాన నియోజకవర్గ స్థాయి నాయకులు కనీస ప్రచారానికి నోచుకుపోవడం సమంజసమేనా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడప్పుడే తాము పార్టీ కండువా కప్పుకోలేమని మాట దాటవేస్తున్నట్టు తెలుస్తోంది

# పట్టు నిలిచేనా..?

జిల్లాలో రాజకీయం విభిన్నం.. ఇక్కడ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలకు నియోజకవర్గాల్లో ప్రాతినిధ్యం ఉంది. పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తింపుపై జరిగేవి కాకపోయినప్పటికీ ఈ నేతలకు తాము బలపర్చిన అభ్యర్థుల గెలుపు ప్రతిష్టాత్మకం. ఫలితాలు తారుమారైతే తమ పట్టు జారిందనే విమర్శలతో పాటు పార్టీ పరిస్థితిపై మరో రకంగా కార్యకర్తల్లో చర్చ సాగుతుందనే అభిప్రాయం స్థానిక ఎమ్మెల్యేల్లో కనిపిస్తోంది. అందుకే పార్టీ పరంగా ఈ ఎన్నికలు జరగకపోయినా వారు మా త్రం తాము బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నా రు. జిల్లాలో మూడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలి విడతలో ప్రభావం చూపెట్టడం ద్వారా మిగతా రెండు విడతల్లోనూ గట్టి ఫలితాలు సాధించాలని ఆయా పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయి.




**మూడు నియోజకవర్గాలు.. ఆరు మండలాలు**

మొదటి విడత పంచాయతీ ఎన్నికలు నేడు ఆరు మండలాల్లో జరగనున్నాయి. బోథ్ నియోజకవర్గంలోని ఇచ్చోడ, సిరికొం డ, ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్, ఇంద్రవెల్లి, ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని నార్నూర్, గాదిగూడ మండలాల్లో పోరు సాగుతుంది. ఇవన్నీ ఎస్టీ రిజర్వుడ్ పంచాయతీలే. బోథ్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, ఖా నాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరికి ఈ విడత కీలకం కానుంది.

**బోథ్‌లో..**

బోథ్ నియోజకవర్గంలో ఈ ఎన్నికలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. మొదటి విడతలో ఈ నియోజకవర్గంలోని రెండు మండలాల్లో జరుగుతున్నాయి. ఇక్కడ మంచి ఫలితాలు సాధిస్తే మలి విడతలో జరిగే మిగతా మండలాల్లో పట్టు సాధించవచ్చనేది ఆయన ప్రయత్నం. రెండు మండలాల్లో 52 పంచాయతీల్లో ఎన్నికలు జరుగుతుండగా, 12 జీపీలు ఏకగ్రీవాలయ్యా యి. ఇందులో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు సమఉజ్జీ లుగా ఉండగా, బీజేపీ తాము ఉన్నామంటే ఉన్నామనే విధంగా ఇప్పటివరకు పరిస్థితి ఉంది. ఇక ఎ న్నికల్లో ఫలితాలు ఎలా ఉంటాయనేది ఆసక్తికరం.

**ఖానాపూర్‌లో..**

ఖానాపూర్ నియోజకవర్గంలో ఎన్నికలు కాంగ్రెస్ ఎమ్మెలే వెడ్మ బొజ్జుకు అత్యంత కీలకంగా మారింది. ఇటీవలే ఆయన పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా కూడా నియామకం అయ్యారు. ఈ క్రమంలో సొంత నియోజకవర్గంలో పార్టీ బలపర్చిన అభ్యర్థుల గె లుపు ఆయనకు ప్రతిష్టాత్మకంగా మారింది. తొలి వి డత ఎన్నికలు జరిగే రెండు మండలాల్లో 11 చోట్ల ఏకగ్రీవాలయ్యాయి. ఇందులో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులతో పాటు ఏ పార్టీకి సంబంధం లేని వారు ఎక్కువ మంది ఉన్నారు. ఇక్కడ కూడా బీజేపీ ఉన్నామంటే ఉన్నామనే విధంగా ఏకగ్రీవంలో కనిపించింది. బీఆర్ఎస్‌కు ఇక్కడ ఏకగ్రీవాల్లో చో టు లభించలేదు. దీంతో ప్రత్యక్ష ఎన్నికల్లో ఫలి తాలు ఎలా ఉంటాయనేది ఆసక్తికరంగా మారింది.

**ఆసిఫాబాద్‌లో..**

ఆసిఫాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో తనకున్న గట్టి పట్టును ఎట్టి పరిస్థితుల్లో కోల్పోకుండా ఆమె ముందుకు కదులుతున్నారు. ఈ నియోజ కవర్గంలోని రెండు మండలాల్లో తొలివిడత ఎన్నికలు జరుగుతుండగా, ఇక్కడ 10 ఏకగ్రీవాలకు గాను ఏకపక్షంగా బీఆర్ఎస్ ముందుంది. కాంగ్రెస్ ఉనికి చాటుకునేంత పరిస్థితి మాత్రమే ఉంది. ఇక ఎన్ని కల ఫలితాలపై అందరూ ఆసక్తిగా గమనిస్తున్నారు.

# ఇండిపెండెట్లపై ప్రధాన పార్టీల దృష్టి

**ఆదిలాబాద్:** మొదటి విడత పంచాయతీ ఎన్నికలు జరిగిన చోట మేజర్ పంచాయతీల్లో ఫలితాలు ఆ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలకు ప్రతికూలంగా రావడం చర్చనీయాంశంగా మారింది. ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్, ఇంద్రవెల్లి పంచాయతీల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు ఓటమి పాలయ్యారు. ఇక్కడ స్వతంత్రులు విజేతలుగా గెలిచారు. బోథ్ నియోజకవర్గంలోని ఇచ్చోడలో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి గెలుపొందారు.

**'హస్తం'కు గట్టి పోటీ ఇచ్చిన బీఆర్ఎస్**

మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ గట్టి పోటీనిచ్చింది. నువ్వా.. నేనా అన్నట్టుగా ఫలితాలు నిలిచాయి. ఈ రెండు పార్టీల తర్వాత స్వతంత్రులు అధిక సంఖ్యలో గెలుపొందడం గమనార్హం. ఖానాపూర్, బోథ్ నియోజకవర్గాల్లోనే స్వతంత్రులు ఎక్కువగా గెలిచారు. వారు ఎటువైపు మొగ్గు చూపుతారనేది ఆసక్తికరంగా మారింది.

**రెండో విడత ఏకగ్రీవాలు ఇలా..**

రెండో విడత ఎన్నికలు ఆదిలాబాద్ నియోజకవర్గంలోని 6, బోథ్ నియోజకవర్గంలోని రెండు మండలాల్లో జరగనున్నాయి. ఇక్కడ 17 జీపీల్లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇందులో కాంగ్రెస్ నుంచి ఆరుగురు, బీజేపీ నుంచి ముగ్గురు, బీఆర్ఎస్ నుంచి ఒకరు ఆయా పార్టీలు బలపర్చిన అభ్యర్థులు ఉండగా, ఏడుగురు స్వతంత్రులు ఉండటం గమనార్హం. ఆదిలాబాద్ నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రాతినిధ్యం వహిస్తుండగా, ఆదిలాబాద్‌రూరల్, బేల నుంచి ఏకగ్రీవమైన సర్పంచులు వారు ఏ పార్టీ వైపు మొగ్గుచూపుతారనే విషయంలో ఇప్పుడే నిర్ణయం వెలువర్చడం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో స్వతంత్ర అభ్యర్థులు అత్యధికంగా అటువైపే మొగ్గుచూపే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం సాగుతుంది. నియోజకవర్గాల్లో ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేల పరపతితో ఆయా



పార్టీల వైపు మొగ్గుచూపుతారా.. లేదా అనేది కూడా చూడాల్సిందే. మొత్తంగా మొదటి విడత పంచాయతీ ఎన్నికలు పూర్తి కాగా, రెండో విడత పంచాయతీ ఎన్నికలపై అందరి దృష్టి నెలకొంది.

## రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కుట్ర

-మొదటిపేజీ తరువాయి

భావజాలాన్ని అమలు చేసేందుకు 400 సీట్లు కావాలని కోరుకున్నారని, బీజేపీకి 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్లు ఎత్తివేస్తారని రాహుల్ గాంధీ చెప్పడంతోనే దేశ ప్రజలు ఆ పార్టీని 240 సీట్లకు పరిమితం చేశారని పేర్కొన్నారు.

**రాహుల్ గాంధీ చేసే పోరాటంలో తెలంగాణ సిద్ధంగా ఉంది**

అలా చేయబట్టే ఇవాళ రాజ్యాంగం రిజర్వేషన్లు ఉన్నాయని, అందుకే ఇప్పుడు ఎస్ఐఆర్ పేరుతో ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. నాడు పేదలు, ఆదివాసీలు, దళితులు, మైనారిటీల కోసం గాంధీ, అంబేడ్కర్ నిలబడినట్లే, ఇప్పుడు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిలుస్తున్నారని కొనియాడారు. మనం వారికి అండగా నిలవాలని కోరారు. ఎస్ఐఆర్ పేరుతో తొలుత ఓటరు కార్డు తొలగిస్తారని, తర్వాత ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ రద్దు చేస్తారని ఆరోపించారు. ఆ తర్వాత మనకు ఉన్న హక్కులన్నీ గుంజుకుంటారని తెలిపారు. ఈ సమస్య ఎన్నికలదో, కాంగ్రెస్ పార్టీదో కాదని, దేశ సమస్య అని, ఈ సమస్యకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేసే పోరాటంలో కలిసి సాగేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని ప్రకటించారు. దేశ ప్రజలంతా కలిసి రావాలని కోరుతున్నానని తెలిపారు.

"ఎస్ఐఆర్, ఓట్ల చోరీ పేరుతో దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, పేదల ఓట్లు తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆ రోజు గాంధీజీ, అంబేడ్కర్ వారి కోసం నిలబడ్డారు. ఇప్పుడు రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున ఖర్గే ఈ జాతి ప్రజల కోసం నిలబడి మోదీ , అమిత్‌షాకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు . ఆ ఆర్ఎస్ఎస్, ఆ గోల్వాల్కర్ భావజాలన్ని ఓడించేందుకు రామ్‌లీలా మైదానంలో మనం ఇక్కడికి ఒకటిగా చేరాం. అక్కా, తమ్ముళ్లారా ఇది పోటీ కాదు. ఇది కాంగ్రెస్ సమస్య కాదు. ఈ సమస్య దేశానిది. దేశంలో పేదలది, దళితులది, ఆదివాసీ, మైనార్టీలది. ఈ సమస్య కోసం రాహుల్ మోదీకి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. అందుకే రాహుల్‌కు మరింత బలాన్ని ఇచ్చి ఆయనకు అండగా నిలబడాలి. ఈ యుద్ధంలో రాహుల్‌గాంధీని దేశం గెలిపించాలి. లేకుంటే పేదల ఓటు హక్కును లాక్కుంటారు. ఆ తర్వాత ఆధార్‌కార్డ్ తొలగిస్తారు. రేషన్‌కార్డు తీసేస్తారు. భూములు, ఆస్తులను లాక్కుంటారు. ఆదివాసీలు సర్వం కోల్పోతారు. అందుకే మనమందరూ ఒక్కటై రాహుల్‌గారికి మద్దతుగా సైన్యంగా మారి మోదీకి వ్యతిరేకంగా పోరాడాలి. తెలంగాణ తరఫున మేము ఇక్కడికి వచ్చాము. మీరు మాతో పోరాడేందుకు సిద్ధమా?" – రేవంత్ రెడ్డి, తెలంగాణ సీఎం

## రెండో విడతలోనూ కాంగ్రెస్ హవా

-మొదటిపేజీ తరువాయి

వెలువడుతున్నాయి. రెండో విడతలో 4,332 సర్పంచ్ స్థానాలకుగానూ 415, వార్డుల్లో 38,322కి గాను 8,304 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం నాచినపల్లిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతుదారుల మధ్య స్వల్ప వాగ్వాదం తలెత్తింది. వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. హనుమకొండ జిల్లా ఐనవోలులో టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్‌రావు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి స్వగ్రామం చెర్లపాలెంలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి మహేందర్? విజయం సాధించారు.

నాయకుల మధ్య వాగ్వాదం

పరకాల ఎంపీడీవోపై హనుమకొండ కలెక్టర్ స్నేహశబరీష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌంటింగ్ కోసం ఉపయోగించే పెట్టెలకు గుర్తింపు స్టిక్కర్లు అంటించడంలో ఆలస్యం చేయడంపై ఆమెను నిలదీశారు. పరకాల మండలం నాగారంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డికి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అప్రమత్తమైన పోలీసులు పరిస్థితిని చల్లబర్చారు.

జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు తన స్వగ్రామం ఝరాసంఘంలో తోటి గ్రామస్థులతో కలిసి లైన్‌లో నిలబడి ఓటు వేశారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం కోనాపూర్‌లో బీఆర్?ఎస్? జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు తన స్వగ్రామం కొరివిపల్లి ఓటు వేశారు.

ఓటేసిన పలువురు ప్రజాప్రతినిధులు

చేగుంట మండలం రుక్మాపూర్‌లో ప్రశాంత్‌రెడ్డి అనే వ్యక్తి సింగపూర్ నుంచి వచ్చి ఓటేశారు. సిద్దిపేట జిల్లా పోతారంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బొప్పాపూర్‌లో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు దంపతులు ఓటు వేశారు. భూంపల్లిలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ఓటు హక్కు వినియోగించుకున్నారు. సిద్దిపేట సీపీ విజయ్ కుమార్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల నిబంధనల్ని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో రెండో విడత పల్లెపోరు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. తమ గ్రామ పరిపాలకులను ఎన్నుకునేందుకు ఉత్సాహంగా ఓటేశారు.

## నీకు వెన్నుపోటు ఖాయం..
## జాగ్రత్త కేసీఆర్..



-మొదటిపేజీ తరువాయి

కుమార్ గౌడ్. ఢిల్లీలో మహేశ్ కుమార్ గౌడ్ ఆదివారం పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా మీడియాతో చిట్‌చాట్ చేశారు. బీఆర్ఎస్‌కు ఫ్యూచర్ ఉంటే కవిత ఎందుకు బయటకు వచ్చేదని ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీ మంత్రి కేటీఆర్‌కి డబ్బులుండటంతోనే సోషల్ మీడియాను మ్యానేజ్ చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ తెలంగాణలో ఎప్పటికీ అధికారంలోకి రాదని.. వారు కళలు కంటున్నారని ఎద్దేవా చేశారు మహేశ్ కుమార్ గౌడ్.

డీసీసీ పదవుల్లో బీసీలకు ప్రాధాన్యం..

'తెలంగాణ రాష్ట్ర కేబినెట్ ప్రక్షాళన కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ హై కమాండ్ నిర్ణయమే ఫైనల్. డీసీసీ పదవుల్లో బీసీలకు ప్రాధాన్యం పెరిగింది. రాష్ట్ర కేబినెట్‌లోకి నేను వెళ్లే ప్రసక్తే లేదని.. కేవలం ప్రచారం మాత్రమే చేస్తున్నారు. టీపీసీసీ అధ్యక్ష పదవితో చాలా సంతోషంగా ఉన్నాను. రాష్ట్ర మంత్రికి లేని ప్రాధాన్యం టీపీసీసీ అధ్యక్షుడికి ఉంది. మా ప్రభుత్వ ఏర్పాటుకు ముందు కేసీ వేణుగోపాల్ నన్ను మంత్రి పదవి తీసుకుంటావా అని అడిగారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి గురించి సీఎం రేవంత్‌రెడ్డి పట్టుదలతో ఉన్నారు. భవిష్యత్తులో హైదరాబాద్‌తో ఎవరూ పోటీ పడలేని విధంగా అభివృద్ధి చేస్తాం. సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ డెవలప్‌మెంట్‌పై ఓ విజన్ ఉంది. తెలంగాణలో మా ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో ఇవ్వడం లేదు' అని వ్యాఖ్యానించారు మహేశ్ కుమార్ గౌడ్.

మా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారు..

'మా ప్రభుత్వం ఇచ్చే ఉచిత విద్యుత్‌తో గ్రామాల్లోని ప్రజలు సంతోషంగా ఉన్నారు. ఒక నెలలోపు పెండింగులో ఉన్న పదవులు అన్నీ భర్తీ చేస్తాం. ఆదిలాబాద్‌లో కాంగ్రెస్ పటిష్ఠంగా ఉంది. పార్టీకి ప్రజల నుంచి అపూర్వ ఆదరణ వస్తోంది. ఆదిలాబాద్ జిల్లాలో ఎక్కువగా సర్పంచ్‌లను కాంగ్రెస్ గెలిచింది. ఇతర రాష్ట్రాల కన్నా హైదరాబాద్‌లో ప్రశాంత వాతావరణం ఉంది. అనేక మంది హైదరాబాద్‌లో సెటిల్ అవుతున్నారు. ఫోర్త్ సీటు ఏర్పాటుతో నగరంలో అభివృద్ధి జరుగుతోంది. భాగ్యనగర అభివృద్ధిని ఎవరు ఆపలేరు. హైదరాబాద్ ఇండియాలో బెస్ట్ సిటీ అవుతుంది. వచ్చే ఏ ఎన్నికల్లోనైనా కాంగ్రెస్ సునాయాసంగా గెలుస్తుంది. తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది' అని ధీమా వ్యక్తం చేశారు మహేశ్ కుమార్ గౌడ్.

# సింగరేణిలో పేరుకుపోయిన సమస్యలు వెంటనే పరిష్కరించాలి

ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్




**నస్పూర్,డిసెంబర్14(సూర్యరేఖ)**సింగరేణిలో ఎన్నికలు జరిగి రెండేళ్లు కావస్తున్నా సమస్యలు పరిష్కరించడంలో యజమాన్యం వెనుకబడి ఉందని ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ అన్నారు.శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఐఎన్టియుసి శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో జనరల్ సెక్రటరీ బి.జనక్ ప్రసాద్ మాట్లాడుతూ... రాబోయే యూనియన్ ఎన్నికల్లో ఐఎన్టియుసి విజయానికి ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. ప్రధానంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం వెనుకబడి ఉందని,25 మంది సీనియర్ లీడర్స్ ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.మెడికల్ బోర్డు జాప్యం, 150 మస్టర్ల సర్క్యులర్,ట్రాన్స్ఫర్ పాలసీ, వంటి నిర్ణయాలు కార్మికులను,నేరుగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను పట్టించుకోవడంలేదని పంచాయితీ ఎన్నికల సందర్భంగా విధుల్లో పాల్గొన్న సింగరేణి సిబ్బందికి ఓడి మంజూరు చేయాలని యాజమాన్యాన్ని కోరామని తెలిపారు. యూనియన్ బలోపేతం ద్వారా కార్మికుల హక్కులను మరింత కట్టుదిట్టంగా రక్షిస్తామని తెలిపారు.ముఖ్యంగా సొంత ఇల్లు కల సాధన,పార్కులపై ఇన్‌కమ్ ట్యాక్స్ మాఫీ, కార్మికులకు న్యాయసమ్మతమైన సంక్షేమ పథకాల అమలు వంటి,కీలక డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,అవి త్వరితగతిన అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ సమావేశంలో ఐఎన్టియుసి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి సమ్మయ్య,వైస్ ప్రెసిడెంట్ శ్యామ్,జనరల్ సెక్రటరీ రవీంద్రరెడ్డి,గరిగె స్వామి,భీమ్ రావ్, ఇంచార్జి సెక్రటరీ పెట్టం శ్రీనివాస్,తుమ్ జీవన్ రావు, ఐఎన్టియుసి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రెండో దశ పంచాయతీ పోలింగ్








**రామయంపేట,డిసెంబర్14(సూర్యరేఖ)** రామయంపేట మండల వ్యాప్తంగా 16 గ్రామపంచాయతీలో రెండో విడత ఎన్నికల సంఘం ఆదివారం పూర్తయింది.రామాయంపేట మండల వ్యాప్తంగా రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్లో పురుషులు 837 ఉండగా మహిళలు 9138 మొత్తం ఓట్లు పదిగోడు,445 ఉన్నాయి.గ్రామాల వారిగా 88.14శాతం ఓట్లు పోలయ్యాయని ఎంపీడీవో చార్జీలో దిన్ తెలిపారు. అదేవిధంగా మండలంలో గ్రామాల వారిగా గెలుపొందిన సర్పంచులు దంతపల్లి మస్కూరి బాలరాజ్ బిజెపి. పర్వతాపూర్ తౌర్య నాయక్ కాంగ్రెస్,కిషన్ తాండ చౌహన్ రాణి రాజు కాంగ్రెస్,జమ్మల తండా బన్సీ నాయక్ కాంగ్రెస్ కాట్రియాల స్రవంతి రాజేందర్ టిఆర్ఎస్ లక్ష్మాపూర్ గొల్లపల్లి నవీన్ గౌడ్ బిజెపి, తుని గండ్ల మల్లన్నగారి శివకుమారి నాగులు కాంగ్రెస్,ఝాన్సీ లింగాపూర్ మానెగండ్ల రామకృష్ణయ్య కాంగ్రెస్ అక్కన్నపేట బక్కయ్యగారి యాదగిరి బిజెపి,ప్రగతి ధర్మారం రెబల్ కాంగ్రెస్ బండారి శ్రీనివాస్ గౌడ్, శివయ్య పల్లి పెండాల మమత టిఆర్ఎస్ సుతార్ పల్లి మద్దూరి సునీల్ టిఆర్ఎస్, ఆర్ వెంకటాపూర్ ఉమా సంజీవరెడ్డి టిఆర్ఎస్, కోనాపూర్ వెంకట్రాంరెడ్డి కాంగ్రెస్ రాయిలాపూర్ స్వాతంత్ర అభ్యర్థి గట్టు సుశీల దామరచెరువు దుంపల టిఆర్ఎస్,లు ఘనవిజయం సాధించారు.

# ఓటమి.. నైరాశ్యం



**ఆదిలాబాద్:** ఇటీవల ఇంద్రవెల్లిలో ఓ వార్డు సభ్యుడిగా పోటీ చేసిన యువ సామాజిక కార్యకర్త ఓటమిపాలయ్యాడు. తన అంచనాల ప్రకారం గెలు పు ఖాయమనుకున్నాడు. అనుకున్న దొకటైతే.. అ య్యింది మరొకటి అన్నట్లు పరాజయం తలుపుతట్టింది. ఎందుకిలా జరిగిందని లెక్కలు వేశాడు. ఎ క్కడ ఓట్లు చేజారాయనే సమీకరణలు తీశాడు. ఒకవేళ ఆ ఓట్లు పడి ఉంటే తన గెలుపు ఖాయమని అనుకున్నాడు. తనకు వారు ఓటు వేయలేదని నిర్ధారించుకున్నాడు. విషయాన్ని జీర్ణించుకోలేకపోయా డు. నా ఓటమికి నువ్వే కారణమంటూ నేరుగా వేలెత్తి చూపాడు. మొదటి విడత పంచాయతీ ఫలితాలు వెలువడిన తర్వాత ఇంద్రవెల్లిలో జరిగిన ఈ ఘట న ఇప్పుడు అంతటా చర్చనీయాంశంగా మారింది. ప్రజలు ఔరా అనుకునే పరిస్థితి తలెత్తింది. ఓటమి చెందిన చోటే గెలుపును వెతుక్కోవాలంటారు.. ఇది ఏ రంగానికైనా వర్తిస్తుందని పెద్దలు చెబుతుంటారు. రాజకీయాల్లోకి వచ్చిన యువత తొలిసారి పరాజయం చవిచూస్తే ఓర్పు ప్రదర్శించాలి తప్ప నిరాశకు గురికావద్దు. విజయం దిశగా మరో ప్రయత్నం చేయాలి. అంతేకానీ ఇతరులను నిందించడం సరికాదు. ఇంద్రవెల్లిలో జరిగిన ఘట న ఓటర్లను విస్తుపోయేలా చేసింది. ఆ వార్డులో ఓ సామాజికవర్గం వారు అధిక సంఖ్యలో ఉండటం, గెలిచిన వ్యక్తి అదే సామాజికవర్గానికి చెందిన వారు కావడంతో ఓటమి చెందిన అతడికి సందేహాలు తలెత్తాయి. ఆ సామాజికవర్గం వ్యక్తులు తనకు ఓటు వేయలేదని అనుమానించాడు. ఇంకేముంది ఆ వర్గానికి చెందిన పెద్దను ఫోన్‌లో దూషించాడు. ఈ పరిణామాన్ని ఊహించని ఆ పెద్ద తన అనుచరులతో కలిసి శనివారం మార్కెట్ బంద్ చేయించి నిరసన తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం ఇది హాట్‌టాపిక్‌గా మారింది. ఓడిపోతే ఇలా అంటారా అనే ప్రశ్న తలెత్తుతోంది.

**ఇంకెన్నెన్నో ..**

మొదటి విడత పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యా యి. ఫలితాలు వచ్చాయి. సర్పంచ్‌లు ఎవరనేది తేలిపోయింది. ఉప సర్పంచ్‌ల ఎన్నిక కూడా జరి గిపోయింది. పార్టీల బలాబ లాలు స్పష్టమయ్యా యి. ఓటమి చెందిన వారు మాత్రం తాము ఖర్చు చేసిన డబ్బులకు సంబంధించి లెక్కలు కడుతున్నారు. ఎక్కడెక్కడైతే డబ్బులు పంచారో ఆ ఓట్లు పడ్డా యా లేదా అనే సమీకరణాలు వేసుకుంటున్నారు. కొంతమంది ఈ ఎన్నికల ద్వారా ఆర్థికంగా చతికిలపడ్డారు. అయినప్పటికీ పలువురు ఓర్పు ప్రదర్శిస్తున్నారు. మరికొందరు మాత్రం దీన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ రోజు రెండో విడత, ఈనెల 17న మూడో విడత ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో ఇలాంటి చిత్రవిచిత్రాలు ఇంకెన్ని చోటు చేసుకుంటాయో చూడాల్సిందే.

## సింగారంలో ఓటు వేసిన జిల్లా కలెక్టర్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి,డిసెంబర్14 (సూర్యరేఖ)** రెండో విడత ఎన్నికలు జరిగే నారాయణపేట మండలంలోని సింగారం గ్రామ పంచాయతీలో గల ప్రభుత్వ ప్రాథమి కోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 25వ పోలింగ్ కేంద్రంలో పదో వార్డు బూత్ లో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదివారం.ఉదయం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.సరిగ్గా ఉదయం 8:25 గంటలకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న కలెక్టర్ నేరుగా బూత్ లోకి వెళ్ళి ఓటు వేశారు.అనంతరం అక్కడున్న పోలింగ్ సిబ్బందితో మాట్లాడి పోలింగ్ సరళిని పరిశీలించారు.సింగారం గ్రామ,మలుపు దారిలో గల కలెక్టర్ బంగ్లా సింగారం పరిధిలోని కౌరంపల్లి శివారులో ఉండటంతో కలెక్టర్ ఓటు సింగారం గ్రామంలో నమోదైంది.ఈమేరకు కలెక్టర్ ఆదివారం తన ఓటు హక్కును సింగారం పోలింగ్ కేంద్రంలో వినియోగించుకున్నారు.రెండో విడతలో దామరగిద్ద, నారాయణపేట,ధన్వాడ, మరికల్ మండలాల పరిధిలోని గ్రామాలలో ఎన్నికల పోలింగ్ జరుగుతోందని,జిల్లా కలెక్టరేట్ నుంచి వెబ్ క్యాస్టింగ్ ద్వారా తాము పోలింగ్ సరళిని పర్య వేక్షిస్తున్నామని,అంతటా ప్రశాంతంగా పోలింగ్ కొనసాగుతుందని ఆమె పేర్కొన్నారు.తాను ఇక్కడి సింగారం గ్రామంలోని పదో వార్డు పోలింగ్ బూత్ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.గించు కోవడం జరిగిందని మీడియాకు తెలిపారు.

## దామరగిద్ద మండల్ టాపర్ గా కన్ని రెడ్డి



**దామరగిద్ద,డిసెంబర్14(సూర్య రేఖ)** దామరగిద్ద మండలంలో రెండవ విడుత ఫలితంలో దామరగిద్దకి చెందిన కాంగ్రెస్ కన్ని రెడ్డి 400 మెజారిటీ దక్కించుకున్నాడు.మద్దెలబిడు రెండవ స్థానం తిరుమలమ్మ కాంగ్రెస్ మెజారిటీ 212 దాకించుకున్నారు.వత్తుగున్ల మూడవ స్థానం మేకలి హన్మంతు కాంగ్రెస్ 169 ఓట్లను దకించుకున్నారు.క్యాతాన్పల్లి గోనిడు బిఆర్ఎస్ సజనాపూర్ హన్మంత్,కాంగ్రెస్ ఉడుమలగిద్ద,సిపియం గోపాల్ కందేన్పల్లి,బిజెపి అంజి లింగ రెడ్డి పల్లి కావాలి మొగులాప్ప,ఇండి పెండెంటూ వాత్తూగున్లా తండా బిఆర్ఎస్ కాంతు నాయక్,గడ్డి మున్కన్ పల్లి కాంగ్రెస్ విజయం దక్కించుకున్నట్లు ప్రకటించారు.

## అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత






**రాజేంద్రనగర్,డిసెంబర్ 14 (సూర్య రేఖ)** అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న ఆటోను అత్తాపూర్ పోలీసులు పట్టుకున్నారు.వివరాల ప్రకారం..రంగారెడ్డి జిల్లా అత్తాపూర్ పోలీసుస్టేషన్ పరిధిలోని రేషన్ షాప్ నంబర్ 632 అక్రమంగా పీడీఎస్ రైస్ ను తరలిస్తున్న సమయంలో విశ్వసనీయ సమాచారం మేరకు అత్తాపూర్ పోలీసులు ఆటోని పట్టుకొని ప్రశ్నించారు.ఐదు మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీసుస్టేషన్ కు తరలించారు.ఆటోలో దాదాపుగా 15 టన్నుల పైగా పీడీఎస్ రైసును అక్రమంగా తీసుకువెళు న్నట్లుగా తేలడంతో కేసు నమోదు చేసుకున్న అత్తాపూర్ పోలీసులు రేషన్ షాప్ యాజమాని శివరాం అక్కడి నుంచి పరారయ్యాడు.ఈ మేరకు అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రశాంత వాతావరణంలో గ్రామపంచాయతీ ఎన్నికలు






పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన రామగుండం పోలీస్ కమిషనర్

**బెల్లంపల్లి,డిసెంబర్14(సూర్యరేఖ)** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్,బెల్లంపల్లి సబ్ డివిజన్, వేమనపల్లి మండలంలో జరుగుతున్న గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. ఈ సందర్భంగా తాళ్ళగురిజాల,నెన్నెల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి,అక్కడ ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను,పోలింగ్ ప్రక్రియ నిర్వహణ తీరును అధికారులతో సమీక్షించారు. పోలింగ్ సజావుగా జరిగేలా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని,ఓట్ల లెక్కింపు ప్రక్రియ నుంచి ఫలితాల వెల్లడి వరకు పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా కొనసాగుతుందని,ప్రజలు శాంతియుతంగా సహకరించాలని కోరారు.గెలుపు ఓటముల విషయంలో ఎవరూ ఉద్రిక్తతలకు లోనుకాకుండా సంయమనం పాటించాలని సూచించారు.ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు భద్రతా చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి ఆర్.ప్రకాష్,నెన్నెల ఎస్ఐ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## దిలీప్ సోనీ 60వ పుట్టినరోజు సందర్భంగా మహా అన్నదానం





**బెల్లంపల్లి,డిసెంబర్14(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణ ప్రముఖ నగల వ్యాపారి సోనీ జువెలరీస్ యజమాని దిలీప్ సోనీ 60వ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం బెల్లంపల్లిలో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బాయిజమ్మ సాయిభక్తి ప్రచార ధార్మికసేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో,దిలీప్ సోనీ అందించిన ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టారు. బెల్లంపల్లి రైల్వే స్టేషన్,కాల్‌టెక్స్,బజార్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో అన్నార్తులకు సాయిభోజన అన్నదానం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో అవసరార్థులు వినియోగించుకున్నారు.ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి మాట్లాడుతూ...మానవ సేవే మాధవ సేవ అన్న లక్ష్యంతో ట్రస్ట్ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్‌తో పాటు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.అన్నదానం చేయదలచిన వారు బాయిజమ్మ సాయిసేవాట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 లను సంప్రదించాలని తెలిపారు.

## ప్రజలతో మమేకమై ఓటర్లకు సహాయం పోలింగ్ కేంద్రాల్లో పోలీసుల మానవీయత





**బెల్లంపల్లి,డిసెంబర్14(సూర్యరేఖ)** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించిన పోలీసులు మానవీయత చాటుకున్నారు.పోలింగ్‌కు వచ్చిన వృద్ధులు, మహిళలు,ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు పోలీసులు సహాయ సహకారాలు అందించారు. భద్రతతో పాటు ఓటర్లకు అవసరమైన మార్గనిర్దేశం, భరోసా కల్పిస్తూ వారు సురక్షితంగా ఓటు వినియోగించుకునేలా చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.శాంతియుత వాతావరణంలో పోలింగ్ కొనసాగేందుకు పోలీస్ శాఖ నిరంతరం పర్యవేక్షణ చేపట్టింది.ప్రజలు స్వేచ్ఛగా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు విధులు నిర్వర్తిస్తూ ప్రజలతో మమేకమయ్యారు.

## ఆరేపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం




ఆరెపల్లి సర్పంచ్ అభ్యర్థి జిమ్మిడి శ్రీలత సుధాకర్



**చెన్నూర్,డిసెంబర్14(సూర్యరేఖ)** భీమారం మండలంలోని ఆరేపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి జిమ్మిడి శ్రీలత సుధాకర్ ప్రచారం జోరుగా సాగుతుంది.ఆరెపల్లి గ్రామంలోని పలు వార్డుల్లో బాల్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు.గ్రామ ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా భావిస్తానని సర్పంచ్ అభ్యర్థి జిమ్మిడి శ్రీలత సుధాకర్ అన్నారు.తనకు సర్పంచ్ గా ప్రజలు అవకాశం కల్పిస్తే గ్రామంలో వాడు వార్డులో తాగునీరు అందిస్తా,వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం,గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన ఏకైక లక్ష్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆయన అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్పస్వామి మహా పడిపూజలో పాల్గొన్న రామంతపూర్ డివిజన్ బిజెపి నాయకులు బండారు వెంకట్రావు

**ఉప్పల్,డిసెంబర్14(సూర్యరేఖ)** హరిహరపుత్ర శ్రీఅయ్యప్ప స్వామి మహాపడిపూజ వెంకట సాయినగర్ రామంతపూర్ భగాయత్ లో గోపాల్ గురుస్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగినది.పూజా కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ బిజెపి నాయకులు బండారు వెంకట్రావు,సర్వ సత్తన్న,సంకూరి కుమారస్వామి, వేముల తిరుపతయ్య,కల్మ కల్లాలింగం,మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,విజయేందర్ రెడ్డి,మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గురుస్వామి,బాబు యాదవ్ గురుస్వామి, నారాయణగురు స్వామి కీర్తి,తదితర అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.



## ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా..

గుశిక సులోచన యోహాను..



**కొల్చారం,డిసెంబర్14(సూర్యరేఖ)** గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా సంగాయిపేట గ్రామ పంచాయతీ అభ్యర్థిగా గోశిక సులోచన యోహాన్ గార్లకు ఘన స్వాగతం బలికిన సంగాయిపేట తాండవాసులు యువకులు ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా నేడు సంగాయిపేట తాండ ప్రచారానికి బయలుదేరే ముందు సర్పంచ్ అభ్యర్థి గోషికే సులోచన యోహాన్ గార్లకు ఘన స్వాగతం పలికిన తాండవాసులు యువకులు ఈ సందర్భంగా సర్పంచ్ సులోచన భర్త యోహన్ మాట్లాడుతూ....సంగాయిపేట గ్రామం,తాండ అభివృద్ధే దేయంగా ముందుకు పోతున్న నన్ను గెలిపించినట్లయితే మీ అందరి కోసం నా ప్రాణ త్యాగాలకు కూడా వెనకాడనని మీకు మాటిస్తున్నానని మీ అభివృద్ధి కోసం పాటుపడతానని ముందు నడుస్తానని మీ అందరి బలమే నా బలమని ప్రతి ఒక్క కులస్తులు ప్రతి ఒక్క కుటుంబీకులు నాప్రాణ సామానులైన వారందరు ఉంగరం గుర్తుకు ఓటేయాలని వినయ విధేయతలతో కోరారూ,మార్పు కావాలి గెలుపు మనదే కావాలి గోశిక సులోచన యోహాను తెలిపారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్ తో క్రికెట్ మ్యాచ్ ను తిలకించిన గడ్డం రవికుమార్



**ఉప్పల్,డిసెంబర్14(సూర్యరేఖ)** ప్రపంచ దిగ్గజ ఫుట్ బాల్ ఆటగాడు మెస్సీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జట్ల జరిగిన ఫుట్ బాల్ మ్యాచ్ సందడిగా జరిగింది.ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో శనివారం రాత్రి జరిగిన ఈ మ్యాచ్ కు రాష్ట్ర మాజీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి,యువకాపునాడు వైస్ ప్రెసిడెంట్ గడ్డం రవికుమార్,మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డిలతో కలిసి క్రికెట్ మ్యాచ్ ను వీక్షించారు.వీరే కాకుండా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ,ఇతర మంత్రులతోను స్టేడియంలో కలువడం వారితో కలిసి మ్యాచ్ చూడటం చాలా ఆనందంగా ఉందని గడ్డం రవికుమార్ పేర్కొన్నారు.హైదరాబాద్ లో ఫుట్ బాల్ మ్యాచ్ సూపర్ సక్సెస్ సీఎం రేవంతన్న పాలనలో తెలంగాణ క్రీడా హబ్ ఏర్పాటు ఖాయమని అన్నారు.మన ఆటలు హైదరాబాద్ లోనే కాదు..ఇక నుంచి ప్రపంచంలోనే పోటీ పడదాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎంతమంది దుష్టశక్తులు అడ్డుకున్న గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా..

ప్రజల ఓట్లతో గెలుపొందిన ప్రతి నాయకుడు ప్రజల మనిషిగా ఉండాలి..

కొక్కొండ గ్రామ వార్డు సభ్యుడు గోద అరుణ్ యాదవ్

ప్రజల ఓట్లతో గెలుపొందిన ప్రతి నాయకుడు ప్రజల మనిషిగా ఉండాలి..



**ములుగు,డిసెంబర్14 (సూర్యరేఖ)** ప్రజల ఓట్లతో వారి ఆశీర్వాదంతో గెలిచిన వ్యక్తి పాలకుడుగా ఉండాలే కానీ డబ్బు సంపాదన కోసమే రాజకీయాలలోకి రావొద్దని మండలంలోని కొక్కొండ గ్రామం మొదటి వార్డు సభ్యుడు గోద అరుణ్ యాదవ్ అభిప్రాయం వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన పలువురు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...తన విద్యాభ్యాసం ముగిసిన నాటి నుంచి నేటి వరకు విద్యార్థుల విద్య కోసం వారి అభ్యున్నతి కోసం నిత్యం ఉద్యమ నాయకుడిగా ఎన్నో ఉద్యమాలు చేశానని తెలిపారు. నిరుపేద విద్యార్థిని విద్యార్థులు విద్యకు దూరమవ్వొద్దనే ఉద్దేశంతో చేసిన ఉద్యమాలను గుర్తు చేసుకున్న కొక్కొండ గ్రామం ప్రజలు వార్డు సభ్యునిగా వారి విలువైన ఓటు వేసి గెలిపించారన్నారు.ప్రజల ఓట్లతో గెలిచి గ్రామ అభివృద్ధి కోసం,వార్డు అభివృద్ధి కోసం కృషి చేయడానికి ముందు వచ్చిన నాకు ఉపసర్పంచ్ పదవి రాకుండా కొంతమంది దుష్టశక్తులు అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతమంది దుష్టశక్తులు అడ్డుకున్న గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

# పుట్టిన ఈ గడ్డ ఊరు రుణం తీర్చుకునేందుకు ఒక్క అవకాశం ఇవ్వండి

బలహీన వర్గాల అభివృద్ధి కోసమే నా ఆరాటం..
వారి అభివృద్ధి కోసమే నా పోరాటం..
మండలంలో భీమారంను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..
సర్పంచ్ అభ్యర్థి ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నంచంద్





**చెన్నూర్,డిసెంబర్14(సూర్యరేఖ)**భీమారం గ్రామాన్ని మండలంలోనే ఆదర్శంగా తీర్చి దిద్దుతానని గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నంచంద్ అన్నారు.ఆదివారం గ్రామంలో ఉంగరం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నంచంద్ మాట్లాడుతూ... ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. గ్రామంలో ఉన్న పెండింగ్ పనులను దశలవారీగా చేపట్టి పూర్తి చేస్తానని ఆమె పేర్కొన్నారు.గ్రామాభివృద్ధే ధ్యేయంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె అన్నారు.ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన 2వ విడత పంచాయితీ ఎన్నికలు

జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,డిసెంబర్14(సూర్యరేఖ)** సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 2వ విడత సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి,కౌంటింగ్ ప్రక్రియను అదనపు ఎన్నికల అధికారి,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావుతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు-2025లో భాగంగా 2వ విడతలో జిల్లాలోని బెల్లంపల్లి,భీమిని,కన్నెపల్లి, నెన్నెల కాసిపేట తాండూర్ వేమనపల్లి మండలాలలో



సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్,కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ బస్తీని అభివృద్ధి బాటలో నడిపించడమే ప్రజాపాలన ప్రథమ లక్ష్యం

నెమలి అనిల్ కుమార్

**ఉప్పల్,డిసెంబర్14(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ బాబానగర్ కాలనీలో చాలా కాలం నుండి ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహాకారంతో రూ. 22 లక్షల నిధులు మంజూరు కావడంతో బస్తీ వాసులు హర్షం వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా మల్లాపూర్,నాచారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్,బండారం శ్రీకాంత్ గౌడ్, ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్





కుమార్ పాల్గొని రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలా భిషేకం చేశారు.ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ...ప్రతి బస్తీని అభివృద్ధి బాటలో నడిపించడమే ప్రజా పాలన ముఖ్యఉద్దే శమని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన రెండు సంవత్సరాల వ్యవధిలో మల్లాపూర్ డివిజన్ కు కోట్లాది రూపాయలు నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బాబానగర్ వాసులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సేవాదళ్, మైనారిటీ, ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ, సెల్,మహిళా,ఎన్ఎస్ యుఐ,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి

**చేవెళ్ల,డిసెంబర్14(సూర్యరేఖ)** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని కౌకుంట్ల గ్రామంలో మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.రెండో విడుత సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం కౌకుంట్లలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రం వద్ద స్థానికులతో కలసి వచ్చి ఓటు హక్కును పి.సబితా ఇంద్రారెడ్డి వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.పోలీసులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఇళ్లల్లో బంధించి,కాంగ్రెస్ నాయకులు డబ్బు మద్యం పంపిణీ చేసే విధంగా సహకరించారని



ఆరోపించారు.

## బొడ్డురాయి నాభి శిలకి దేవర వంశీ పూజలు నిర్వహించి,బోనాల సమార్పణ..



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్14(సూర్యరేఖ)**హైదరాబాద్ కు తలమానిక మైన కార్వాన్,తాళ్లగడ్డ రాజలింగయ్య కబ్బడ్డి స్టేడియం ప్రాంతంలో భక్తుల పూజలందుకొంటున్న శ్రీబొడ్డురాయి నాభి శిల ద్వితీయ వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. గ్రామ పురోహితులు శ్రీఅవదూత శర్మ మరియు శ్రీహరిహర శర్మ పంతులు వంశపారంపర్య ధర్మకర్తల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ,అన్న సంతర్పణ జరిపించారు. భారతీయ జనతా పార్టీ యువనాయకుడు,సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ పాల్గొని భక్తి శ్రద్ధలతో బొడ్డు రాయి బోనాల మహోత్సవ వేడుకలు ఘనంగా జరిపించారు.

## అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా

సీతారాం తాండ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కమ్లి మోహన్ సింగ్



**కొల్చారం,డిసెంబర్14(సూర్యరేఖ)**కత్తెర గుర్తుకు ఓటు వేసి..సీతారాం తండా సర్పంచిగా స్వతంత్ర అభ్యర్థి కమ్లి మోహన్ సింగ్ ను అత్యధిక మెజార్టీచే గెలిపించాలని వరిగుంతం మాజీ ఎంపిటిసి లలిత రామచంద్రనాయక్,మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ నాయక్ తాండ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మెదక్ జిల్లా,కొల్చారం మండలం,సీతారాం తండా స్వతంత్ర అభ్యర్థి కమ్లీ మోహన్ సింగ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సీతారాం తండా కొత్త గ్రామపంచాయతీగా ఏర్పాటయ్యాక మొదటిసారి సర్పంచ్ గా సీతారాం తండాకు ప్రాధాన్యత ఇచ్చామని,ఈసారి తుక్యతాండకు చెందిన అభ్యర్థి కమ్లి మోహన్ సింగ్ ను గెలిపించేందుకు కత్తెర గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు.గత ప్రభుత్వంలో అత్యధికంగా నిధులు తీసుకొచ్చి సీసీ రోడ్లు,డంప్యాడ్,వైకుంఠధామం,పల్లె ప్రకృతి వనం నిర్మించుకున్నామని,ఈసారి కూడా అత్యధికంగా నిధులు తీసుకొచ్చి సీతారాం తండాను అభివృద్ధి చేసుకుందామని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వరిగంతం సొసైటీ మాజీ చైర్మన్, డిసిసిబి మాజీ డైరెక్టర్ హరిచంద్ర నాయక్,శ్రీనివాస్ నాయక్,పూల్ సింగ్,రవి,తదితరులు పాల్గొన్నారు.

## డీలిమిటేషన్ పేరుతో ఎంఐఎంకు అనుకూలంగా కుట్రలు..

అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సుల్గే వెంకటేష్







**రాజేంద్రనగర్,డిసెంబర్14 (సూర్యరేఖ) :** అత్తాపూర్ డివిజన్ డీలిమిటేషన్ పేరుతో ఎంఐఎంకు అనుకూలంగా కుట్ర చేస్తున్నారని అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సుల్గే వెంకటేష్ ఆరోపించారు.ఈ మేరకు రాజేంద్ర నగర్ సర్కిల్ కార్యాలయంలో సెట్విన్ కాలనీని అత్తాపూర్ డివిజన్ లో కలుపవద్దని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సులేమాన్ నగర్ డివిజన్లోని మీరాలం ట్యాంక్ సెట్విన్ కాలనీ కలపడంతో ఎంఐఎంకు అనుకూలంగా మారుతుంద న్నారు.అత్తాపూర్ డివిజన్ ను కైవసం చేసుకోవడం కోసం ఈ కుట్రను పన్నారని ఆరోపించారు. ఎంఐఎం పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని, కాంగ్రెస్,ఎంఐఎంల రాజకీయ నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి, కార్యదర్శి విజయ స్వామి,సీనియర్ నాయకులు శశికాంత్ శర్మ,బంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ లో విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**చిల్కానగర్ డివిజన్లో 100శాతం పనులు పూర్తి చేస్తా.. కార్పొరేటర్ బన్నాల**

**ఉప్పల్,డిసెంబర్14(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆదివారం చిల్కానగర్ డివిజన్ లోనీ శివాలయం ప్రాంతంలో జరుగుతున్న డ్రైనేజ్ పైప్ లైన్ పనులను పర్యవేక్షించారు.అనంతరం డివిజన్ మాజీ అధ్యక్షులు చేర్యాల శ్రీనివాస్ శివాలయం వెనకాల వీధులలో నూతన స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ లు,సీసీ రోడ్లు బాగా దెబ్బతిన్నాయని బస్తీ వాసులతో కలిసి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ కి తెలపడం జరిగింది.అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహమూద్,సైనాజ్ చిల్కానగర్ మర్రిచెట్టు ప్రాంతంలో అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల సమీపంలో గల స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్లు,సిసి రోడ్లు బాగా దెబ్బతిన్నాయని బస్తీ వాసులతో కలిసి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ కి చూపించడం జరిగింది. అనంతరం గీతా ప్రవీణ్ జిహెచ్ఎంసి ఏఈ.రాధిక తో మాట్లాడుతూ... వెంటనే ఆయా ప్రాంతాల్లో నూతన సీసీ రోడ్ల కొరకు,స్టార్మ్ వాటర్ డ్రైన్ల కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి,కొకొండ జగన్ మాస శేఖర్ పరునంది నర్సింగ్ రావు, షఫీ హనీఫ్ సుందర్ రామచందర్,శ్యామ్ బంటి,బస్తీ వాసులో బస్తీ మహిళలు పాల్గొన్నారు.

# అప్పాజీపల్లిలో రామకిష్టయ్య పేరు మళ్లీ మారుమోగుతోంది

**తండ్రి ఆశయాల సాధనకు తనయుడు ధనరాజ్ అడుగులు..**

**ధనరాజ్ ప్రచారంతో గ్రామ రాజకీయాల్లో భావోద్వేగ ఉత్కంఠ..**







**కొల్చారం,డిసెంబర్14(సూర్యరేఖ)** తండ్రి వారసత్వమే ఆయుధంగా ముందుకు వచ్చిన ధనరాజ్,బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలోకి వచ్చి అప్పాజీపల్లి గ్రామంలో హాట్ టాపిక్గా మారిన ఎన్నిక..సంపూర్ణ అభివృద్ధి మేనిఫెస్టోతో ప్రజల ముందుకు.. దేవాలయాలు రోడ్లు,నీరు ఉద్యోగాలు హామీలతో పెరిగిన ఆశలు..నేను పాలకుడు కాదు,గ్రామ సేవకుడినీ. ధనరాజ్ మాటలతో గ్రామ ప్రజల్లో పెరుగుతున్న నమ్మకం గెలుపుపై అంచనాలు..కొల్చారం మండల రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసిన నేత స్వర్గీయ కన్నెబోయిన రామకిష్టయ్య చేసిన సేవలు నేటికీ అప్పాజీపల్లి గ్రామ ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచాయి.ఆ సేవల జ్ఞాపకాలను స్మరించుకుంటూ,నేడు గ్రామంలో ఆయన పేరు మళ్లీ ప్రతిధ్వనిస్తోంది.రామకిష్టయ్య వారసత్వాన్ని కొనసాగించాలనే సంకల్పంతో ఆయన తనయుడు కన్నెబోయిన ధనరాజ్ బీఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగడంతో అప్పాజీపల్లి రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.ఈ ప్రచారం గ్రామాన్ని హాట్ టాపిక్గా మార్చింది.ప్రచారంలో భాగంగా ధనరాజ్ తన కుటుంబ సభ్యులతో కలిసి గల్లి గల్లికి, ఇంటింటా తిరుగుతూ ప్రజలను పలకరిస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మహిళలు,యువత స్వర్గీయ రామకిష్టయ్య రోజులను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనవుతున్నారు.మా రామకిష్టయ్య చేసిన సేవలు మర్చిపోలేనివి. ఇప్పుడు ఆయన కొడుకు అదే బాటలో నడుస్తున్నాడు అంటూ పలువురు గ్రామస్తులు కంటతడి పెట్టుకుంటూ చెబుతున్నారు.సంపూర్ణ అభివృద్ధి మేనిఫెస్టోతో ప్రజల ముందుకు తండ్రి కలలను నిజం చేయాలనే సంకల్పంతో ధనరాజ్ గ్రామాభివృద్ధికి విస్తృత మేనిఫెస్టోను ప్రకటించారు.ప్రభుత్వ పథకాలతో పాటు,స్వంత నిర్ణయాలు,స్వంత నిధులతో చేపట్టే అభివృద్ధి పనులను స్పష్టంగా వెల్లడించడం విశేషం.

**-మేనిఫెస్టో ముఖ్యాంశాలు...**

పెద్దమ్మ గుడి నిర్మాణం,నాలుగు పేర్లలతో మక్తల పోచమ్మ గుడి నిర్మాణం,హనుమండ్ల గర్భగుడి నిర్మాణం,మహిళా సంఘం భవన నిర్మాణం ముదిరాజ్ కమిటీ భవన నిర్మాణం గ్రామంలో మినీ వాటర్ ట్యాంకుల ఏర్పాటు వినాయక చవితి సందర్భంగా పెద్ద మండపాలకు రూ.11,116,చిన్న మండపాలకు రూ.5,111విరాళం,అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ,నిరంతర స్వచ్ఛమైన తాగునీటి సరఫరా,అర్హులైన వారికి పింఛన్లు ఇప్పించడం,ఇంటర్,డిగ్రీ చదువుతున్న యువతకు మెదక్లో ఉద్యోగ అవకాశాల కల్పన నిరుపేదలకు నీలవర్ణ ఇళ్ల మంజూరు చర్యలు కొత్త అంగన్వాడీ భవనం నిర్మాణం ప్రభుత్వ పాఠశాలలో డెవలప్మెంట్ ప్రచార భాగంగా ధనరాజ్ మాట్లాడుతూ...నేను పాలకుడిని కాదు గ్రామ సేవకుడిని,నా బలం ప్రజల నమ్మకం.నా లక్ష్యం మా ఊరి అభివృద్ధి,ఇది నా నాన్న ఆశయం.నేను తప్పకుండా నెరవేర్చుతాను. నాకు రాజకీయ ఆశలు లేవు.గ్రామ అభివృద్ధికే నా జీవితం అంకితం అని స్పష్టం చేశారు.ఈ మాటలు గ్రామ ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరిచాయి. తండ్రి సేవల ధ్రువపత్రాన్ని గుర్తుచేసుకుంటూ ధనరాజ్ అడుగులు వేస్తుండటంతో,అప్పాజీపల్లిలో కొత్త ఆశలు,కొత్త ఆకాంక్షలు మొలకెత్తుతున్నాయి.

**-17న తేలనున్నతీర్పు..**

రాబోయే ఎన్నికల్లో అప్పాజీపల్లి గ్రామ ప్రజలు మళ్లీ రామకిష్టయ్య కుటుంబానికి గట్టి మద్దతు పలుకుతారా.?తండ్రి కలలు,ఆశయాలకు నూతన జీవం పోస్తారా?అన్న ఉత్కంఠతో గ్రామం ఎదురుచూస్తోంది.గ్రామ ప్రజల ఆశీర్వాదమే ధనరాజ్ గెలుపుకు ప్రధాన బలం కానుందన్న చర్చ గ్రామమంతా వినిపిస్తోంది.వేచి చూద్దాం.. 17వ తేదీ తీర్పు అప్పాజీపల్లి భవిష్యత్తును ఏ దిశగా మలుస్తుందో.!

# అత్తాపూర్లో ఘనంగా విఠల్ రుక్మిణి శోభాయాత్ర

**పాల్గొని స్వాగతం పలికిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వనం శ్రీరామ్ రెడ్డి**

**రాజేంద్రనగర్,డిసెంబర్14(సూర్యరేఖ) :** విఠల్ రుక్మిణిల ఆశీస్సులు ప్రజలందిరపై ఉండాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వనం శ్రీరామ్ రెడ్డి అన్నారు.అత్తాపూర్ డివిజన్ శివాజీనగర్ లోని పాండురంగ మందిరం నుంచి విఠల్ రుక్మిణి శోభాయాత్రను నిర్వహించారు.ఈ శోభాయాత్ర రాంబాగ్,పాండురంగానగర్ శివాజీనగర్ హుడాకాలనీ సాయినగర్,మారుతీనగర్ బస్తీల మీదుగా భజనలు చేస్తూ,భక్తిపాటలు పాడుతూ సాగింది.ఈ శోభాయాత్రలో వేలాది మంది భక్తులు పాల్గొని తమ భక్తిని చాటారు.అందులో భాగంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వనం శ్రీరామ్ రెడ్డి ఆధ్వర్యంలో విఠల్ రుక్మిణి పల్లకికి పూలతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జైహింద్ రెడ్డి,శివకుమార్,దశరత్ రెడ్డి, మారుతీరావు శివకుమార్ శంకర్ భద్రినాథ్



మహేందర్,దశరత్ తదితరులు పాల్గొన్నారు.

## మూడో విడత ఎన్నికల విధులకు హాజరు కాకపోతే కఠిన చర్యలు..

**జిల్లా కలెక్టర్ సీరియస్ వార్నింగ్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి,డిసెంబర్14 (సూర్యరేఖ)** ఈనెల 17న జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల మూడో విడత పోలింగ్ సందర్భంగా ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు తప్పక హాజరుకావాలని లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని,జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో హెచ్చరించారు.ఈ నెల17న జిల్లాలోని మక్తల్,మాగనూరు కృష్ణనర్వ ఊట్కూర్ మండలాలలో జరిగే ఎన్నికల విధులకు విధిగా హాజరు కావాలన్నారు.ఎన్నికల విధుల పట్ల నిర్లక్షంగా వ్యవహరించి హాజరు కాకపోతే ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కఠినమైనచర్యలు ఉంటాయని ఆమె తీవ్రంగా హెచ్చరించారు.

## హైందవ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా బొడ్డురాయి వార్షికోత్సవాలు జీవన్ సింగ్



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్14(సూర్యరేఖ)** తాళ్లగడ్డ రాజలింగయ్య కబ్బడ్డి స్టేడియం ప్రాంతంలో గల శ్రీబొడ్డురాయి నాభిశిల ద్వితీయ వార్షికోత్సవాలు హైందవ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా రెండు రోజుల పాటు తాళ్ళగడ్డ యువజన సంఘం ప్రతినిధులు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని భారత రాష్ట్ర సమితి కార్వాన్ నియోజకవర్గ ఇంచార్జ్ ఠాకూర్ జీవంసింగ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఠాకూర్ జీవం సింగ్ పాల్గొని పూజలు నిర్వహించి తీర్థప్రసాద వితరణతో పాటు అన్నప్రసాద వితరణలో భాగస్వాములైనారు. ఈ సందర్బంగా ఆలయ ప్రతినిధులు ఆలయ మర్యాదలతో ఠాకూర్ జీవంసింగ్ ను ఘనంగా సత్కరించారు.

## గ్రామ అభివృద్దే లక్ష్యం

**ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి స్వప్న**



**ఖమ్మం,డిసెంబర్14(సూర్యరేఖ) :** తల్లాడ మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థిని పోట్రూ స్వప్న ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు.ఆదివారం ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల గుర్తు కత్తెరకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.గ్రామ అభివృద్ధికి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సహకారం తీసుకుంటామని వివరించారు.

## ఆశీర్వదించండి నూతనకల్ గ్రామపంచాయతీని అభివృద్ధి పరుస్తా

**బీఆర్ఎస్,సీపీఎం సర్పంచ్ అభ్యర్థి బాలమ్మ**



**ఖమ్మం,డిసెంబర్14(సూర్యరేఖ):** తల్లాడ మండలం నూతనకల్లు బీఆర్ఎస్,సీపీఎం పార్టీ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి బలవంతపు బాలమ్మ ప్రచారంలో దూసుకుపోతున్నారు.ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుపై ఓటు వేసి నూతనకల్లు గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నూతనకల్లు గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు చొరవ తీసుకుంటానన్నారు.గ్రామంలో ఉన్న అనేక సమస్యలను గ్రామ నాయకుల సహకారంతో పరిష్కరిస్తానని,ఈ సారి సర్పంచ్ గా ఆశీర్వదించాలన్నారు.

సూర్య
సోమవారం 15 డిసెంబర్ 2025

# ఎంఐఎం పార్టీ మెప్పుకోసమే డీలిమిటేషన్ ప్రక్రియ

## ప్రజలు బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించాలి..

## ఎంఐఎంను భూస్థాపితం చేస్తాం..

## మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి



**రాజేంద్రనగర్,డిసెంబర్14(సూర్యరేఖ)** కాంగ్రెస్ పాలకులు ఏఐఎంఐఎం పార్టీ మెప్పుకోసమే డీలిమిటేషన్ కు తెరలేపిందని మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆరోపించారు.కాంగ్రెస్ పాలనతో ప్రజలు ఎవరూ సంతృప్తిగా లేరని ఆయన దుయ్యబట్టారు. ఆదివారం మైలార్ దేవ్ పల్లి డివిజన్‌కు సంబంధించిన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వం డివిజన్‌ను రెండు భాగాలుగా విభజించిందని ఇందులో బండ్లగూడ ప్రాంతాలను తమ డివిజన్ లో చేర్చారన్నారు.ఈ మొత్తం విభజన ప్రక్రియ ఎంఐఎం పార్టీకి అనుకూలంగా జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు.

ప్రధానంగా ఓల్డ్ సిటీలో కొత్తగా ఏర్పాటు చేసిన డివిజన్‌లో జనాభా 25 వేలలోపే ఉండగా,తమ డివిజన్‌లో మాత్రం దాదాపు40వేల మంది ప్రజలు ఉన్నారని అన్నారు.అధికారంలోకి ఎవరు వచ్చినా తమ పూర్తి మద్దతు అధికార పార్టీకి ఉంటుందన్నారు.కానీ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఎంఐఎం పార్టీని పూర్తిగా భూస్థాపితం చేస్తామని తేల్చి చెప్పారు.రాబోయ జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రజల మద్దతు బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో ఎస్సీ మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగు రవి,ఓబీసీ మోర్చా అడికే రాజు,ఓబీసీ మోర్చా బొమ్మ రాజు నరసమ్మ,బల్ల శ్రీనివాస్ యాదవ్,అడికే మహేందర్ జి శ్రవణ్ కుమార్,వై ప్రభాకర్ గూడూరి అంజి,సాయి తేజ,వేణు,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట మండలంలో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు






















**నిజాంపేట,డిసెంబర్14(సూర్యరేఖ)** మండలంలోని 16గ్రామ పంచాయతీలకు మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా,14 గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందారు.

**-గెలుపొందిన అభ్యర్థుల వివరాలు..**

కాసింపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి లౌడ్య రామచంద్ర నాయక్,జెడ్చెరువు తండాలో కాంగ్రెస్ అభ్యర్థి బాబునాయక్,రాంపూర్ లో బిజెపి అభ్యర్థి పొన్నబోయిన ప్రవీణ్,తిప్పనగుల్లలో బిఆర్ఎస్ అభ్యర్థి మంగలిపల్లి మంజుల,రజాక్ పల్లిలో బిఆర్ఎస్ అభ్యర్థి వొజ్జ కనకరాజు,నస్కల్ లో కాంగ్రెస్ అభ్యర్థి నాతిఅంజమ్మ లక్ష్మగౌడ్,చల్మెడలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొమ్మన మల్లేశం వెంకటాపూర్ కె లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరిత బచ్చురాజుపల్లిలో బిజెపి అభ్యర్థి చిమ్మనమైన శైలజ కల్వకుంటలో బిఆర్ఎస్ అభ్యర్థి అందె కొండల్ రెడ్డి,నందిగామ ఆకుల శేరి స్వప్న నిజాంపేటలో బిజెపి అభ్యర్థి చల్మెటి నరేందర్,లు ఎన్నికల పోటీలో గెలుపొందారు. మరొక గ్రామ ఫలితాలు తేలనున్నాయి.

## అడుగడుగున గుంతల మయం..

## కంకర రోడ్డుపై ప్రయాణం అయోమయం



**నార్నూర్ :** ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం మారేగావ్ నుంచి కొలమ గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు కంకర తేలి అడుగు అడుగున గుంతల మయంగా మారింది. హీరాపూర్, పర్సవాడ, తోయాగూడా, కొలామ, బుద్ధ గూడా గ్రామాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులతో పాటు వాహనదారులు అవస్థలు పడుతున్నారు. రోడ్డుపై కంకర తేలి ఉండడంతో వాహనాలు మరమ్మతులకు గురి అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయంలో ఈ రోడ్డు గుండా వెళ్లాలంటే ప్రయాణం నరకంగా ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకునే నాధుడే కరువయ్యారని వాపోతున్నారు. వాహనాలు జారిపడి ప్రమాదాలకు గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

## గంజి రఘునాథ్ ను సత్కరించిన బొడ్డురాయి ఆలయ ప్రతినిధులు..



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్14(సూర్యరేఖ)** హైదరాబాద్‌కు తలమానికమైన కార్వాన్,తాళ్లగడ్డ రాజలింగయ్య కబ్బడ్డి స్టేడియం ప్రాంతంలో కొలువుదీరిన బొడ్డురాయి నాభిశిల ద్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా కౌన్సిల్ సభ్యులు కార్వాన్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గంజి రఘునాథ్ పాల్గొని భక్తి శ్రద్ధలతో బొడ్డు రాయి బోనాల మహోత్సవ వేడుకల్లో పూజలు ఘనంగా జరిపించారు.ఈ సందర్భంగా తాళ్ళగడ్డ యువజన సంఘం,బొడ్డురాయి ఉత్సవాల ప్రతినిధుల బృందం గంజి రఘునాథ్ ను ఘనంగా సత్కరించారు.

## ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా..

**శీలం కోటేశ్వరి**



**ఖమ్మం జిల్లా,డిసెంబర్14(సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలోని ముచ్చవారం గ్రామపంచాయతీ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి శీలం కోటేశ్వరి,వారి ఎన్నికల గుర్తు కత్తెర గుర్తుపై మీ పవిత్రమైన ఓటు వేసి అఖండమైన మెజార్టీతో గెలిపించాలని గ్రామంలో ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు.గ్రామపంచాయతీ ప్రజలు వారికి బ్రహ్మరథం పడుతున్నారు.మంచికి మారుపేరు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కష్టసుఖాలు తెలుసుకునే వీరికి గ్రామపంచాయతీ అండదండలు ఉంటాయని ఆశాభావంతో ఉన్నారు.

## గ్రామ దేవత బొడ్డురాయి వేడుకల్లో దేవర శ్రీనివాస్ కు ఘన సన్మానం..



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్14(సూర్యరేఖ)** తాళ్ళగడ్డ ప్రాంత గ్రామ దేవత అయిన శ్రీబొడ్డురాయి నాభిశిల ద్వితీయ వార్షికోత్సవాల పండుగ తాళ్ళగడ్డ యువజన సంఘం ప్రతినిధుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన పండుగ వేడుకల్లో భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతినిధుల బృందం దేవర శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నగర నాయకులు బోడి అన్నుయాదవ్,భుజెందర్ యాదవ్,సందేష్ యాదవ్, అనీల్ చారి,ప్రముఖ న్యాయవాదులు విద్యాసాగర్,వెంకటేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తా..



**ఖమ్మం,డిసెంబర్14(సూర్యరేఖ)**కల్లూరు మండల పరిధిలోని ముచ్చవరం గ్రామపంచాయతీలో బీఆర్ఎస్,టిడిపి బలపరిచిన అభ్యర్థి రామశెట్టి రాజ్యలక్ష్మి ఉంగరంకు ఓటు వేసి గెలిపించాలన్నారు.ముచ్చవారు గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్ది అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని తెలిపారు.గ్రామ పంచాయతీ ప్రజలకు హామీ ఇచ్చారు.గ్రామంలో అనేక సమస్యలను ఉన్నాయని వాటిని పరిష్కరిస్తానని, ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరార.గ్రామపంచాయతీని రాష్ట్రస్థాయిలో తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని రామశెట్టి రాజ్యలక్ష్మి హామీ ఇచ్చారు.మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై ఏసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని పంచాయతీ ప్రజలను కోరడం జరిగింది.

# ప్రభుత్వ స్థలాన్ని ప్రజా అవసరాలకు వినియోగించాలి

**బుల్కాపూర్ ను సంరక్షించాలి..**
**మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ**





**మణికొండ,డిసెంబర్14(సూర్యరేఖ)** ప్రభుత్వ స్థలాన్ని ప్రజా అవసరాలకు వినియోగించేలా అధికారులు,యంత్రాంగం చర్యలు తీసుకోవాలని మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ అన్నారు.మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు గతంలో పలుమార్లు బుల్కాపూర్ నాలా పరిరక్షణ కొరకు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొచ్చినా ప్రస్తుతం పుప్పాలగూడ అపర్ణ జీనోన్ బహుళ అంతస్తుల సముదాయం ప్రక్కగా బాక్స్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టడం జరిగిందని గుర్తించి,ఆదివారం అపర్ణ జినాన్ దగ్గర నుంచి సాస్ ఐవా,సుఖిల్ ఉబంటు,వ్యూ రెసిడెన్సి తదితర బహుళ అంతస్తుల కట్టడాల వద్ద మొదలు పెట్టి బీరప్ప దేవాలయం వరకు బుల్కాపూర్ నాలాను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్థానికుల సమాచారం మేరకు పుప్పాలగూడ సర్వే నెంబర్ 363,364,365 లో దాదాపు17 గుంటల బఫర్ జోన్ స్థలాన్ని స్వాధీన పరచుకోవలసి ఉండగా సర్వే నెంబర్ 362పులిచెర్లగడ్డ బఫర్ జోన్ కు అనుకూలంగా మూడు ఎకరాల ప్రభుత్వ భూమిలో త్రవ్వకాలు చేస్తున్నారన్నారు.ప్రభుత్వ భూమిని ప్రజా అవసరాలకు ఉపయోగించాల్సి ఉండగా బిల్డర్ల అనుకూలంగా ప్రభుత్వ భూమిని వినియోగించడం సరైన చర్యకాదని మండిపడ్డారు.ప్రభుత్వ రెవెన్యూ రికార్డులు ప్రకారం రూ.మూడు కోట్ల విలువ చేసే రెండు గుంటల ప్రభుత్వ భూమి పుప్పాలగూడ సర్వే నెంబర్ 315లో ఎక్కడ ఉందో నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు.అపర్ణ జినాన్ దగ్గర్నుంచి మణికొండ మర్రిచెట్టు వరకు బఫర్ జోన్ స్థలాన్ని నిర్ధారిస్తూ బుల్కాపూర్ నాలాను పరిరక్షించాల్సిన అవసరం ఉందని వివరించారు.అసలే వర్షాకాలంలో కుండపోత వర్షాలు కురుస్తున్న కారణంగా పాత మణికొండ పురపాలక సంఘ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు వరద ముంపుకు గురికాకుండా బుల్కాపూర్ నాలాను పరిరక్షించడం అత్యంత అవసరమని అందుకు సంబంధిత అధికారులు సత్వరమే తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుట్టమీది నరేందర్ బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి,అందే లక్ష్మణ్ రావు బండమీది మల్లేష్,మహమ్మద్ ఆరీఫ్,సుమనళిని యాలాల కిరణ్,రమణ మూర్తి,శ్రీధర్,దేవి ప్రియ,బిందు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐసీఏఆర్ భారతీయ వరి పరిశోధనా సంస్థ 11వ ఫౌండేషన్ డే వేడుకలు








**రాజేంద్రనగర్,డిసెంబర్14(సూర్యరేఖ)** నగరంలోని రాజేంద్రనగర్ ఐసీఏఆర్ భారతీయ వరి పరిశోధనా సంస్థలో ఆదివారం 11వ ఫౌండేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఎస్వీఎస్ శాస్త్రీ ఆడిటోరియంలో ఉదయం10 గంటలకు ప్రారంభమైంది.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి న్యూఢిల్లీకి చెందిన ఉపమహానిర్దేశకులు (క్రాప్ సైన్సెస్)డాక్టర్ డీకే.యాదవ్ ఆన్‌లైన్ ద్వారా హాజరై ప్రసంగించారు.దేశ ఆహార భద్రతలో వరి కీలక పాత్ర పోషిస్తోందని,ఈ రంగంలో ఐఐఆర్ఆర్ అందిస్తున్న పరిశోధనా సేవలు ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు.అలాగే గౌరవ అతిథులుగా ఐసీఏఆర్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్.కె. ప్రధాన్ ఏఎన్జీఆర్ ఏయూ పరిశోధన సంచాలకులు డాక్టర్ పీవీ సత్యనారాయణలు ఆన్‌లైన్ ద్వారా కార్యక్రమంలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎం.సుందరం స్వాగత ప్రసంగం చేశారు. సంస్థ11సంవత్సరాల ప్రయాణంలో సాధించిన పరిశోధనా విజయాలు, అభివృద్ధి చేసిన వరిరకాలు రైతులకు అందిస్తున్న సాంకేతిక సేవలను సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన డాక్టర్ ఎస్వీఎస్ శాస్త్రీ స్మారక ఉపన్యాసాన్ని పీజేటీయూ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జనయ్య వరి విప్లవం- లోటు దశ నుంచి మిగులు దశకు మార్పు ప్రయాణం అనే అంశంపై అందించారు.దేశంలో వరి ఉత్పత్తి లోటు స్థితి నుంచి మిగులు స్థితికి చేరుకోవడంలో పరిశోధన,విధానాలు,రైతుల పాత్ర కీలకమని ఆయన తన ఉపన్యాసంలో విశ్లేషణాత్మకంగా వివరించారు.అనంతరం సంస్థలో విశిష్ట సేవలందించిన శాస్త్రవేత్తలు,సిబ్బందికి అవార్డులు



ప్రదానం చేయడం జరిగిందన్నారు.అలాగే పదవీ విరమణ చేసిన ఉద్యోగులు తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమం చివరలో అతిథులకు సత్కారం నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎంబీబీ.ప్రసాద్ బాబు,డాక్టర్ ఆర్.మహేందర్ కుమార్,శితాంశు కుమార్,ఆర్ఎస్‌కేవీవీ మాజీ ఉపకులపతి డాక్టర్ ఎస్.కె.రావు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ శిశుమందిర్‌లో సప్తశక్తి సంఘం కార్యక్రమం



**రాజేంద్రనగర్,డిసెంబర్14(సూర్యరేఖ)** కుటుంబం సమాజానికి మూల స్తంభమని,మంచి కుటుంబం విలువలతో పెరిగిన వ్యక్తులే సమాజాభివృద్ధికి పునాది వేస్తారని ఆర్ఎస్ఎస్ సేవికాసమితి చార్మినార్ భాగ్ సహకార్యవాహిక సభ్యులు కె.విజయలక్ష్మి అన్నారు.శ్రీసరస్వతి శిశు మందిర్ శివరాంపల్లి పాఠశాల ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి బాలసంస్కార కేంద్రంగా వీకర్ సెక్షన్ కాలనీ హనుమాన్ గుడి వద్ద సప్త శక్తి సంఘం కార్యక్రమం మహిళలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విద్యాభారతి అఖిల భారత కార్యదర్శి మధుసంజీవ్ సావ్ జి, అనఘా వెంకటలక్ష్మి,శ్రీసరస్వతీ విద్యాపీఠం ప్రాంత కార్యదర్శి,కందాడ శారదా దయానిధి రెడ్డి,సప్తశక్తిసంఘం టోలి సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సామాజికంగా కుటుంబ పరంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అన్నారు. కుటుంబంలో స్త్రీపాత్ర క్షమా మాతృ,ధైర్య వివేకంను పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కె.విజయలక్ష్మి,పతకమూరి శ్రీనివాస్ రావు, గంగాధర్ రెడ్డి,రాఘవ రెడ్డి,మధు శ్రీసంజీవ్ సావ్ జి,పాఠశాల ప్రధానాచార్యులు కె.శ్రీనివాస్,కమిటీ అధ్యక్షులు సదాల చంద్రారెడ్డి,కమిటీ కార్యదర్శి జి.అనిల్,సమితి కోశాధికారి శీలా సంతోష్ కమిటీసభ్యులు హారతి చక్రపాణి,గొట్టి అనిల్ కందాడ జంగారెడ్డి,గుమ్మడి మోహన్ రెడ్డి ఆచార్యుల బృందం పాల్గొన్నారు.

## వరి కొయ్యల పేరుతో చెట్లు దహనం..

**పర్యావరణ ప్రేమికుల ఆందోళన..**



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్14 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా మక్తల్ శివారులో వరి కొయ్యలు కాల్చే నెపంతో రైతులు చెట్లను ఇష్టానుసారంగా కాల్చి వేస్తున్నారు.ఈ సందర్భంగా ఖానాపూర్ గ్రామం నుండి చందాపూర్ వెళ్లే మట్టి రోడ్డులో గడ్డి కాలుస్తూ దాదాపు 20 నుండి 30 చెట్లను కాల్చి బూడిద చేశారని,అటువైపు వెళుతున్న బాటసారులు తెలిపారు.ఈ సంఘటనపై పర్యావరణ ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.చెట్లు పెంచాలని ప్రభుత్వాలు ప్రజలకు అవగాహన చేస్తున్న కొందరు తీరు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంత జరుగుతున్న సంబంధిత అటవీ శాఖ అధికారులకు కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## నితిన్ నబిన్ జీమీ నాయకత్వలో బీజేపీ పార్టీ దేశంలో అగ్రగామిగా ఎదగాలి..

**వెంకటేష్ యాదవ్.**



**నాంపల్లి,హైద్రాబాద్, డిసెంబర్14(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన గౌరవ నితిన్ నబిన్ జీకి భాజపా జియాగూడ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ...నితిన్ నబిన్ జీ మీ విస్తృతమైన సంస్థాగత అనుభవం మరియు పార్టీ సిద్ధాంతాల పట్ల అంకితభావం నిస్సందేహంగా మా మిషన్‌ను బలపరుస్తాయన్నారు.పార్టీ యొక్క నిరంతర అభివృద్ధి,పార్టీ విజయం కోసం మీ నాయకత్వంలో పని చేయడానికి మేము ఎదురుచూస్తున్నామన్నారు.సవాలులతో కూడిన ముఖ్యమైన బాధ్యత స్వీకరించినాడుకు శుభాకాంక్షలు అని,మీ నాయకత్వ లో పార్టీ దేశంలో అగ్రగామిగా ఎదగాలని అన్నారు.

## ఇంట్లో డోర్ లాక్ చేసుకున్న చిన్నారి..

**బాలుడి ప్రాణాలు కాపాడిన అగ్నిమాపక సిబ్బంది**





**రాజేంద్రనగర్,డిసెంబర్ 14 (సూర్యరేఖ) :** సంవత్సరంపై బడిన బాలుడు ఇంట్లో ఎవరూ చూడక పోయే సరికి ఇంట్లోకి వెళ్లి డోర్ లాక్ చేసుకున్న సంఘటన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ హైదర్ గూడలోని శివనగర్ కాలనీలో చోటుచేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు అగ్నిమాపక సిబ్బంది సహకారంతో రెస్క్యూ చేసి బాలుడిని కాపాడారు.వివరాల ప్రకారం..రంగారెడ్డి జిల్లా హైదర్ గూడ శివనగర్ కాలనీలో ఆరవ్ మెహ్తో అనే సంవత్సరంన్నర చిన్నారి ఇంట్లో ఎవరూ చూడకపోయే సరికి ఓ గదిలోకి వెళ్లి డోర్ ను లాక్ చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అగ్నిమాపక సిబ్బంది సమాచారం అందజేశారు.ఘటనా స్థలానికి చేరుకున్న లంగర్ హౌస్ అగ్నిమాపక సిబ్బంది వెంటనే లాడర్ సహాయం తో రెస్క్యూ చేసి బాలుడిని కాపాడారు.ఈ రెస్క్యూలో తార అలీ ఖాన్,బి. సంతోష్ కుమార్,శ్రీకాంత్ రెడ్డి,సురేందర్,లంగర్ హౌస్ అగ్నిమాపక సిబ్బందిని బాలుడి కుటుంబ సభ్యులు అభినందించి,ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలు







**మండల వ్యాప్తంగా 83శాతం పోలింగ్...**

**నిజాంపేట,డిసెంబర్14 (సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా ఆదివారం గ్రామ పంచాయతీ సర్పంచ్ వార్డ్ సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగాయి.ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు తమ తమ ఓటు హక్కుల వినియోగించుకున్నారు.గ్రామాలలో ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని వసతులు ఏర్పాటు చేయడం వికలాంగులకు వృద్ధులకు వీల్ చైర్లుతో పాటు వాలంటీర్లను ఏర్పాటు చేశారు.గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు ప్రతిష్టమైన సిబ్బంది ఏర్పాటు చేసి పోలింగ్ ను ప్రశాంతంగా నిర్వహించారు.మండల వ్యాప్తంగా 83శాతం పోలింగ్ జరిగిందని,ఎన్నికల అధికారి విజయ తెలిపారు. వీరిలో మగవారి కంటే ఆడవారి ఓటు శాతం ఎక్కువ కావడం విశేషం ఓటు హక్కు వినియోగించుకున్న వారికి అభినందనలు తెలిపారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ ఎస్పీ మహేందర్







**నిజాంపేట,డిసెంబర్14(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా రెండో విడత స్థానిక గ్రామ సర్పంచ్ వార్డు ఎన్నికలు ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రశాంతంగా ముగిసాయి.ఈ నేపథ్యంలో 83 శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల స్పెషల్ అధికారి విజయ తెలిపారు.అలాగే ఎన్నికల పోలింగ్ కేంద్రాలను అడిషనల్ ఎస్పీ మహేందర్,ఏఆర్ డిఎస్పి రంగనాయకు,లు సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రెండో విడత స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయని,ఈ పోలింగ్ లో మగవారి కంటే ఆడవారి పోలింగ్ శాతం ఎక్కువైందని ఓటుకు వినియోగించిన వారికి అభినందనలు తెలిపారు.అలాగే మండలంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలకు ప్రజలు సహకరించాలని కోరారు.అలాగే మధ్యాహ్నం రెండు గంటల నుండి పోలింగ్ కౌంటింగ్ కు సర్వం సిద్ధం చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో రాజిరెడ్డి,డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ,సీఐ కృష్ణమూర్తి,ఎస్సై రాజేష్,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఐఎంకు అనుకూలంగా డివిజన్ల పునర్విభజన











**గందరగోళం..నిరసన గళం**

**ఏకపక్షంగా చేశారంటూ బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు..**

**కాంగ్రెస్ రాజకీయంపై మండిపడ్డ మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**

**రాజేంద్రనగర్,డిసెంబర్14(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో డివిజన్ల పునర్విభజన సక్రమంగా జరగలేదని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.కేవలం ఎంఐఎం పార్టీకి అనుకూలించేలా ఈ పునర్విభజన ఉందని వ్యాఖ్యానించారు.ఆదివారం డివిజన్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకుల రౌండ్ టేబుల్ సమావేశాన్ని బాబుల్ రెడ్డినగర్ లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... రాజేంద్రనగర్ సర్కిల్లో వివిధ డివిజన్ల పునర్విభజన సక్రమంగా జరగలేదని మండిపడ్డారు.మేజర్ గ్రామ పంచాయితీలుగా ఉన్న ముఖ్య గ్రామాలను విభజించి ఒక్కొక్క గ్రామాన్ని రెండు డివిజన్ పరిధిలలో కలపడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. మైలార్ దేవ్ పల్లి(ఉడంగడ్డ) గ్రామాన్ని కాటేదాన్ డివిజన్ లో సగం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో సగం ఉంచడం,అలాగే గగన్ పహాడ్ గ్రామాన్ని కూడా సగం రాజేంద్రనగర్ డివిజన్ లో సగం,మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో కలపడం సరైన పద్ధతిలో విభజన చేయలేదని అన్నారు.చాలా వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం పార్టీకి అనుకూలించేలా విభజించడం జరిగిందని ఆరోపించారు.కావున ఇప్పటికైన ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని వారి కోరిక మేరకు నడుచుకోవాలని డిమాండ్ చేశారు.కాటేదాన్ డివిజన్ గా నామకరణం చేసిన ప్రాంతం అంత పెద్ద గ్రామమైన మైలార్ దేవ్ పల్లి డివిజన్ గా పేరు మార్చాలని,అలాగే మైలార్ దేవ్ పల్లి డివిజన్ గా పేరు పెట్టిన ప్రాంతాన్ని పెద్ద గ్రామము అయిన లక్ష్మీగూడ,గగన్ పహాడ్ అయినా మార్చాలని కోరారు.ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక పార్టీ వారికే సానుకూలంగా చేస్తూ ఉండకుండా ప్రజలకు కలిగే ఇబ్బందుల దృష్ట్యా మానవీయకోణములో ఆలోచించాలన్నారు.స్థానిక ఎమ్మెల్యే 2015లో గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఏ డివిజన్ కూడా మార్చకుండా మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీసీలు ఉంటే అప్పుడున్న ప్రభుత్వం నియోజకవర్గంలో రాజేంద్రనగర్ సర్కిల్లో మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో ప్రేమ్ దాస్ గౌడ్ ను ఓడించాలంటే అందులో గగన్ పహాడ్,భవాని కాలనీ,ప్రేమావతి పేట్ ను కలిపి బీసీ కాస్త జనరల్ చేసి బీసీలకు అన్యాయం చేశారని గుర్తు చేశారు.అత్తాపూర్ లో కూడా జనరల్ ఉంటే అక్కడ బీసీ చేసి అక్కడి ప్రజలకు కూడా అన్యాయం చేశారన్నారు.అప్పుడు వ్యతిరేకించకుండా ఊరుకుండిపోయారని,ఇప్పుడు కూడా మైలార్ దేవ్ పల్లి డివిజన్ ను కాటేదాన్ గా పేరు మార్చడంపై నోరు విప్పకుంటే మైలార్ దేవ్ పల్లి అనే పేరు కనుమరుగై మరుగున పడి పోయే ప్రమాదం ఉంది కాబట్టి ఇప్పటికైనా కాటేదాన్ డివిజన్ పేరు తొలగించి ఒక డివిజన్ పేరు మైలార్ దేవ్ పల్లి,మరో డివిజన్ పేరు లక్ష్మిగూడగా పేరుమార్చి ప్రజలకు అందుబాటులో ఉండే నిర్ణయాలు తీసుకొని ప్రజలకు మేలుకలిగేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు అక్కెం రఘు యాదవ్,రాజేష్ యాదవ్,లక్ష్మిరాజ్,ఎడ్లకాడి సూర్యం,సరికొండ దుర్గేష్,సరితా మహేష్,ఎం.చిరంజీవి,గోల్కొండ వెంకటరమణ,మల్లేష్,రవీందర్ యాదవ్,లేవి రాజ్ ఎడ్లకాడి చంద్ర శేఖర్,కవ్వగూడెం గౌతమ్ బండమీద సాయికృష్ణ,సునీల్,గంజి రాజు ఈశ్వర్ శ్రీకాంత్ రెడ్డి,బాల్ రాజ్,మహేష్ యాదవ్ వెంకటేష్ నేత,లక్ష్మణ్,సర్వర్ శశిధర్ లక్ష్మయ్య అవినాష్,నీలేష్ తదితరులు పాల్గొన్నారు.

## అతివేగంతో ఇరువురిని ఢీకొట్టిన కారు..

**పరారీలో కారులోని నలుగురు**





**రాజేంద్రనగర్,డిసెంబర్14 (సూర్యరేఖ)**వేగంగా దూసుకువచ్చిన కారు ఇరువురిని ఢీకొట్టిన ఘటనలో ఇరువురు తీవ్ర గాయాలకు గురయ్యారు. ఈ సంఘటన రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి శంషాబాద్ కు వెళ్లే హైవే రోడ్డుపై అతివేగంగా వచ్చిన కారు డివైడర్ పక్కనే ఉన్న స్థానికులను ఒక్కసారి ఢీకొనడంతో రోడ్డు క్రాస్ చేస్తున్న ఇద్దరు వ్యక్తులకు డివైడర్ను ఢీకొట్టిన రాడ్లు వచ్చి తగిలాయి. దీంతో వారికి తీవ్రంగా గాయాలయ్యాయి.అక్కడే ఉన్న స్థానికులు చూసి వెంటనే గాయాలు అయిన ఇరువురిని అంబులెన్స్ సహాయంతో ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు.దీంతో కారులోని నలుగురు అక్కడి నుంచి పరారయ్యారు.స్థానికుల సమాచారం మేరకు మద్యం సేవించి ఉన్నారని,ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశారు.అక్కడే ఉన్న సీసీ కెమెరాలతో పాటు పోలీసులు కారు ఎవరి పేరుపై ఉంది, అతివేగంకు గల కారణాలపై పూర్తిగా దర్యాప్తు చేసి కేసు నమోదు చేశారు.

## కోనేటి ప్రార్థన మందిరంలో మహిళల క్రిస్మస్ వేడుకలు..



**రాజేంద్రనగర్,డిసెంబర్ 14(సూర్యరేఖ)** ప్రపంచ మానవాళికి ప్రేమను పంచిన మహనీయుడు యేసు క్రీస్తు అని రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ కోనేటి ప్రార్థన మందిరం పాస్టర్ రెవరెండ్ ఎస్. యేసుమణి అన్నారు.రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ లో ఉన్న కోనేటి ప్రార్థన మందిరంలో ఆదివారం మహిళల క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా చర్చి పాస్టర్ రెవరెండ్ ఎస్.యేసుమణి బైబిల్ సందేశాలను అందజేశారు.డిసెంబర్ నెల రోజుల పాటు క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు.

## ఎంఐఎంతో లాలూచీ పడిన కాంగ్రెస్..

**మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గోదా పాండు యాదవ్**





**రాజేంద్రనగర్,డిసెంబర్ 14 (సూర్యరేఖ)** ఎంఐఎం పార్టీతో కాంగ్రెస్ ప్రభుత్వం లాలూచీ పడిందని మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గోదా పాండు యాదవ్ అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ డిలిమిటేషన్ జరగడానికి కాంగ్రెస్,ఎంఐఎం పార్టీ కుమ్మక్కైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మైలార్ దేవ్ పల్లి డివిజన్ విభజన కేవలం రాజకీయ కోణంలోనే జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇందులో స్థానిక ఎమ్మెల్యే,ఎంఐఎం పార్టీ కుట్ర దాగి ఉందని అన్నారు.ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని,తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.వార్డుల విభజన శాస్త్రీయంగా జరగలేదని,కేవలం మజ్లిస్ రాజకీయ లబ్ధి చేకూర్చేలా హద్దులు మార్చారని గోదా పాండు యాదవ్ ఆరోపించారు.కాలనీలు,బస్తీలను రెండు, మూడు ముక్కలు చేసి ఆయా వార్డుల్లో కలుపారన్నారు.ఎంఐఎం పార్టీని మెప్పించేందుకు,వెనుకబడిన వర్గాలు,హిందూ సమాజాన్ని రాజకీయంగా నిర్వీర్యం చేయాలనే దురుద్దేశంతో డివిజన్లను కావాలని వక్రీకరించి విభజించిందని ఆరోపించారు.కాంగ్రెస్-ఎంఐఎం మధ్య ఉన్న అప్రకటిత పొత్తు వల్లే ఈ డివిజన్ల విభజన జరిగిందని,ఇది ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా చీకటి ఒప్పందాల ద్వారా అమలు చేసిన దారుణ నిర్ణయమని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ చెడం వెంకటరమణ,ఓబీసీ కన్వీనర్ బొమ్మరాజు నర్సింహా,మైనారిటీ మోర్చా డివిజన్ అధ్యక్షులు మాజహార్,కిరణ్ తుల్జ తదితరులు పాల్గొన్నారు.

# మోసపోయి గోసపడకండి.. బీఆర్ఎస్ అభ్యర్థిని ఆశీర్వదించండి..

గెలిపించండి..కష్టాలు తీరుస్తా
బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలి..
అభివృద్ధికి ఓటు వేయండి..
అభ్యర్థి ఔరాదే శర్నప్ప ఔరాదే రాములు







**కంగ్టి,డిసెంబర్14(సూర్యరేఖ) :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కంగ్టి మండలం తుర్కవాడ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన తనను గెలిపించాలని అభ్యర్థి ఔరాదే శర్నప్ప,ఔరాదే రాములు (రమేష్ ముదిరాజ్)కోరారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి తుర్కవాడ గ్రామంలో ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని వివరించి బీఆర్ఎస్ అభ్యర్థి అభ్యర్థి ఔరాదే శర్నప్ప ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పార్టీ కార్యకర్తలు,వార్డు సభ్యులు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని అన్నారు.బీసీని గెలిపించుకుంటే గ్రామ అభివృద్ధి జరుగుతుందని అన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలన్నారు. గత 60 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశామని,ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. గతంలో పి.భోజిరెడ్డి సర్పంచ్ గా పనిచేశారు కానీ అభివృద్ధి జరగలేదన్నారు. ఇప్పుడు అయన కొడుకు పోటీలో ఉన్నారని,ఏం లాభం ఉండదన్నారు.అందుకే బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.తనకు గ్రామస్తులు ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అభివృద్ధికి కృషి చేస్తానని, నిస్వార్థంగా నిష్పక్షపాతంగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# మణికొండలో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు

**తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు..**
**అధికారుల సహకారంతో అల్కాపూర్ టౌన్షిప్‌లో అక్రమ ఫ్లోర్లు..**
**భారీగా ముడుపులు అందుకుంటున్న మున్సిపల్ అధికారులు..**
**ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి..**
**అసెస్మెంట్ పేరుతో దోపిడీకి పాల్పడుతున్న వైనం**
**కీలకంగా మణికొండ మున్సిపల్ అధికారి**

**మణికొండ,డిసెంబర్14(సూర్యరేఖ) :** నగరం రోజురోజుకు విస్తరిస్తున్న క్రమంలో అక్రమార్కులు వీరవిహారం చేస్తున్నారు..వీరికి అండగా అధికారులు ఉండటంతో తమకు నచ్చిన విధంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి..తీసుకున్న అనుమతులు..చేపట్టే నిర్మాణాలకు విరుద్ధంగా ఈ నిర్మాణాలు జరుగుతుండటం..ఇందుకు అధికారులు పూర్తిగా సహకరించడం అంతా ఓ పద్ధతి ప్రకారం జరిగిపోతుందని విమర్శలు వస్తున్నాయి..కొంత మంది అధికారుల ఆశకు ఇలాంటి అక్రమాలు పెద్ద సంఖ్యలో ప్రోత్సహించబడుతున్నాయని స్థానికుల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వస్తుంది.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మణికొండ సర్కిల్లో అల్కాపూర్ టౌన్షిప్, స్ట్రీట్ నెంబర్ 6లో గల ప్లాట్ నెంబర్ 30లో భారీ అక్రమ నిర్మాణం వెలుగులోకి వచ్చింది. ఈ ప్లాట్‌కు జీ ప్లస్ టూ (జీం2) మాత్రమే అనుమతులు తీసుకున్న యజమాని నిబంధనలకు విరుద్ధంగా అదనంగా మూడు ఫ్లోర్లు నిర్మించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీని వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా నష్టం వాటిల్లిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా మున్సిపల్ అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది.సంబంధిత అధికారులు భారీగా ముడుపులు తీసుకుని అక్రమాలకు అండగా నిలుస్తున్నారంటూ స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు.అసెస్మెంట్ల పేరుతో ఓ కీలక అధికారి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం అందుతుంది. గతంలో ఈ ప్రాంతం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సమయంలో జీ ప్లస్ టూ అనుమతులు తీసుకున్న సదరు యజమాని,తరువాత గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం అవుతుందని తెలుసుకొని అదనంగా మూడు ఫ్లోర్లు నిర్మించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు."ఇచ్చుకో ఎంతైనా కట్టుకో ఎంతైనా" అన్న చందంగా అధికారులు వ్యవహరిస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**-ప్రభుత్వ ఆదాయానికి గండి..!**

ఇలాంటి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు తమ జేబులు నింపుకునే పనిలో పడ్డారు.దీంతో ప్రభుత్వ ఆదాయం నష్టపోతే తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శలు పెద్ద ఎత్తున వస్తున్నాయి.ఈ ఘటనపై వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని,హైదరాబాద్ మేయర్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్‌ను స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.లేదంటే ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



# సర్పంచ్ గా గెలిపిస్తే...గ్రామాన్ని సస్యశ్యామలం చేస్తా

**గ్రామ పంచాయతీ కార్యాలయానికి సొంత స్థలం ఇస్తా..**
**సర్పంచ్ అభ్యర్థి గుర్రం శ్రీనివాస్ గౌడ్**



**మందమర్రి,డిసెంబర్14(సూర్యరేఖ)** స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ గా గెలిపించి అవకాశం కల్పిస్తే గ్రామ సేవకుడిగా పని చేస్తానని అదిల్ పేట గ్రామన్ని సస్యశ్యామలం చేస్తానని సర్పంచ్ అభ్యర్థి గుర్రం శ్రీనివాస్ గౌడ్ అన్నారు.మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని అదిల్ పేట గ్రామంలో ఆదివారం ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి అభిమానం గల్లా ఊరు అదిల్ పేట గ్రామంలోని ప్రజలు తన ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి తన సొంత భూమి ఇస్తానని,అలాగే సిసి రోడ్లు డ్రైనేజీలు వీధిలైట్లు, ఇంటింటికి మంచి నీటి సౌకర్యంతో పాటు గ్రామంలో మౌళిక వసతులు అన్ని కల్పిస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నానని పేర్కొన్నారు.వృద్ధులకు పింఛన్లు, ప్రభుత్వం నుండి అందే పలు రకాల సంక్షేమ పథకాలు అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని మహిళలు యువకులు,వృద్ధులు గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్దల సహకారంతో సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి మంచిర్యాల జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం ఈ నెల 17న జరగనున్న ఎన్నికల్లో తనను ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.అందరికీ అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సేవ చేస్తానని,తనను ఆదరించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ ర్యాలీలో గ్రామస్థులు మద్దతుదారులు పాల్గొన్నారు.

## 181 లీటర్ల అక్రమ మద్యం పట్టివేత

**-నారాయణపేట టౌన్ ఎస్ ఐ వెంక టేశ్వర్లు....**



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్ 13 (సూర్యరేఖ):** ఎన్నికల నిబంధనల అమలులో భా గంగా నారాయణపేట మండలం పే రపల్లి గ్రామంలో ని అశోక్ గౌడ్ కిరాణ దుకాణంలో అక్రమంగా మద్యం నిల్వ ఉంచినట్లు పక్కా సమాచారం అందడంతో నారాయణపేట టౌన్ పోలీసులు దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో మొత్తం181 లీటర్ల మ ద్యంను స్వాధీనం చేసు కొని నారా యణపేట టౌన్ పోలీస్ స్టేషన్‌కు త రలించారు. విచారణలో స్వాధీనం చేసుకున్న మద్యంవిలువ సుమారు రూ. 65,600/- గా నిర్ధారించబ డిందని తెలిపారు.అక్రమంగమద్యం నిల్వ ఉంచి నందు కు సంబంధిత వ్యక్తి అశోక్ గౌడ్ పై కేసునమోదు చే సి దర్యాప్తు కొనసాగిస్తున్నామని నా రాయణపేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వ ర్లు వెల్లడించారు.ఎన్నికలసమయం లో అక్రమ మద్యం, డబ్బు పంపిణీ పై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా పోలీసులకు సహక రించాలని ఆయన కోరారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడిపూజ..

**బిజెపి పార్టీ గోషామహల్ గోల్కొండ జిల్లా ఇంచార్జ్ వై.శ్రీధర్**



**రాజేంద్రనగర్,డిసెంబర్14(సూర్యరేఖ)** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని బిజెపి పార్టీ గోషామహల్ గోల్కొండ జిల్లా ఇంచార్జ్ వై.శ్రీధర్ అన్నారు.రాజేంద్రనగర్ హరియరక్షేత్రం శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ మెకానిక్ రమేష్ స్వామి18వ పడిపూజ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు విచ్చేసి తీర్థప్రసాదాలు తీసుకొని స్వామివారి మహా పడిపూజను తిలకించారు.శ్రీశ్రీశ్రీ ఎల్ విబి ప్రసాద్ గురుస్వామి,జి.బాలరాజ్ ముదిరాజ్ గురుస్వామి ఆశీస్సులతో ఈ పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వై.శ్రీధర్ హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎం.రాంబాబు స్వామి, వై. హరగోపాల్,శ్రీధర్,డి.యాదగిరి,కే. రమేష్,సహదేవ్,కే.శశీ కే.ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్వేల్ పురవీధులలో శ్రీసత్యసాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర..




**రాజేంద్రనగర్,డిసెంబర్14(సూర్యరేఖ)** భగవాన్ శ్రీసత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలలో భాగంగా రాజేంద్రనగర్ శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం రాత్రి రాజేంద్రనగర్,బుద్వేల్ పరిసర బస్తీలు కాలనీలలో శ్రీసత్యసాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర కొనసాగింది. శ్రీసత్యసాయి బాబా సేవా సంస్థల రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండల కన్వీనర్ శివరాజ్,మాజీ కన్వీనర్ పెండ్యాల రామక్రిష్ణ,ల ఆధ్వర్యంలో ఈ రథయాత్ర కొనసాగింది. మేళతాళాలు,భజనలు,వేధ మంత్రాలతో ప్రేమ ప్రవాహిని రథయాత్రలో భక్తులు శ్రీసత్యసాయి బాబాను స్మరించుకున్నారు. రాజేంద్రనగర్, బుద్వేల్ గచ్చిబౌళి,మణికొండ, హయత్ నగర్ ప్రాంతాలకు చెందిన శ్రీసత్యసాయి బాబా భక్తులు ఈ ప్రేమ ప్రవాహిని రథయాత్రలో పాల్గొన్నారు. శ్రీసత్యసాయి బాబా ప్రపంచానికి తన ప్రేమను పంచారని గుర్తు చేశారు. ఆధ్యాత్మిక మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు.భజన కార్యక్రమంలో భక్తులు జి. వేణుగోపాల్, జి.లక్ష్మీ,గంగప్ప పద్మావతి మాధవి సూర్యసింగ్,క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.


## రెండో విడతలో ఎన్నికలు ప్రశాంతం..
## పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లాలో గత మొదటి విడతతో పోల్చుకుంటే రెండో విడతలో ఓటింగ్ శాతం పెరుగిందని, ఎన్నికలు ప్రశాంతంగా ముగుస్తున్నాయని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బస్సు నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 263 గ్రామపంచాయతీలు ఉన్నాయని వాటి పరిధిలో ఎన్నికల నిర్వహణకు మూడో విడతలుగా ఎన్నికలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.ఉదయం నుంచి క్రమంగా పోలింగ్ శాతం పెరుగుతూ వస్తుందని తమ స్వయంగా ధర్మారం మండలంలో పాలకుర్తి మండలంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్లు ఆయన వివరించారు.

## దుమ్మురేపుతున్న పెద్దిరెడ్డి సాంగ్.. నాగదుర్గ ఒక్క పాటకు తీసుకునే రెమ్యునరేషన్ ఎంతంటే..




ప్రస్తుతం తెలంగాణ ఫోక్ సాంగ్స్ సోషల్ మీడియాను ఏలేస్తున్నాయి. ఇప్పుడు యూట్యూబ్ లో తెగ ట్రెండ్ అవుతున్న పాటలలో పేరుగల్ల పెద్దిరెడ్డి ఒకటి. ఫోక్ డ్యాన్సర్ నాగదుర్గ నటించిన ఈ పాట ఇప్పుడు నెట్టింట దూసుకుపోతుంది. బుల్లెట్టు బండి ఫేమ్ బండి లక్ష్మణ్ రాసిన ఈ పాట ఇప్పుడు అందరిని ఆకట్టుకుంటుంది. ఓ తండ్రిపై కూతురు చూపించే ప్రేమను నేపథ్యంగా అద్భుతంగా లిరిక్స్ రాశారు బుల్లెట్ బండి ఫేం లక్ష్మణ్. ఇప్పుడు ఈ పాట మిలియన్ వ్యూస్ తో దుమ్మురేపుతంది. ఈపాటను మమత రమేశ్ పాడగా.. మదన్ కే మ్యూజిక్ అందించారు. పచ్చని పోలాల మధ్యలో అందమైన ప్రకృతితో ఈ పాటను మరింత అందంగా తెరకెక్కించారు. ఇందులో నాగదుర్గ లుక్స్, డ్యాన్సు చూసి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఇదెలా ఉంటే.. ప్రస్తుతం యూట్యూబ్ సెన్సేషన్ నాగదుర్గ గురించి తెలుసుకోవడానికి నెటిజన్స్ తెగ సెర్చ్ చేస్తున్నారు. గతంలో ఓ యూట్యూబ్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నాగదుర్గ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. కూచిపూడితో తన నృత్య ప్రస్థానం ప్రారంభించి, ఆ తర్వాత జానపద డ్యాన్సర్ గా మారిన నాగదుర్గ ఇప్పుడు హీరోయిన్ గా మారింది. నాగదుర్గ మాట్లాడుతూ%ెౕ% పాటల ఎంపికలో లిరిక్స్, మ్యూజిక్‌కు ప్రాధాన్యత ఇస్తానని, కుటుంబ సభ్యుల సలహాలు కూడా తీసుకుంటానని వెల్లడించారు. నాలుగు సంవత్సరాల తన ప్రయాణంలో సుమారు 300 పాటలు చేశానని, ప్రతి పాటకు ప్రత్యేకత చూపించడానికి కాస్ట్యూమ్స్, హెయిర్ స్టైల్, డాన్స్‌లో వైవిధ్యాన్ని ప్రదర్శిస్తానని వివరించారు. విమర్శలను పట్టించుకోకుండా, సానుకూల వ్యక్తులతోనే తన సర్కిల్‌ను పరిమితం చేసుకుంటానని నాగదుర్గ తెలిపారు. తాను చేయనన్న కొన్ని పాటలు పెద్ద హిట్ అయ్యాయని, అలాగే తాను చేసిన పాటల విజయానికి ప్రధాన కారణం పాటలోని లిరిక్స్, మ్యూజిక్ అని, తన నృత్యం దానికి అదనపు బలంగా మాత్రమే ఉంటుందని అన్నారు. రెమ్యూనరేషన్ విషయంలో కూడా తన కెరీర్ మొదట్లో తీసుకున్న దానికి ఇప్పుడు తేడా ఉందని, తన బ్రాండ్ వాల్యూ పెరిగిందని అన్నారు. కొత్త ఛానెల్స్ అయినా, పాట నచ్చితే రెమ్యూనరేషన్ తగ్గించుకోవడానికి కూడా సిద్ధంగా ఉంటానని నాగదుర్గ పేర్కొన్నారు. సాయి పల్లవితో పోల్చడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.



## ఎన్నాకెన్నాళ్లకు.. ఫైనల్‌గా అయలాన్ తెలుగు రిలీజ్‌పై క్లారిటీ

కోలీవుడ్ స్టార్ హీరో శివకార్తికేయన్, రకుల్ ప్రీత్ సింగ్ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం అయలాన్ ఆర్ రవికుమార్ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ మూవీ తమిళనాడులో పొంగల్ కానుకగా జనవరి 12న విడుదలై మంచి టాక్ తెచ్చుకుంది. అయలాన్ తెలుగు వెర్షన్ ను కూడా అదే తేదీన (జనవరి 26న) తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా విడుదల చేయాల్సి ఉండగా.. పలు కారణాల వల్ల థియేటర్ల నుంచి తొలగించారు. కాగా తమిళ్ వెర్షన్ ఫిబ్రవరి 9 సన్ నెక్ట్స్‌లోకి వచ్చేసింది. అయితే తెలుగు వెర్షన్ ఎప్పుడు వస్తుందనే దానిపై ఇప్పటివరకు ఎలాంటి అప్‌డేట్ రాలేదు. అయితే తెలుగులో కూడా మేకర్స్ విడుదలకు ప్లాన్ చేసినప్పటికీ వర్కవుట్ కాలేదు. కానీ మేకర్స్ అప్పటినుంచి థియేటర్ రిలీజ్ అప్‌డేట్ లేదా ఓటీటీ రిలీజ్‌పై కూడా ఎలాంటి వార్త షేర్ చేయలేదు. తీవ్ర నిరాశలో ఉన్న తెలుగు మూవీ లవర్స్ కు ఫైనల్‌గా మేకర్స్ అదిరిపోయే వార్త అందించారు. అయలాన్ డైరెక్టుగా టీవీలో సందడి చేయనుంది. డిసెంబర్ 21న మధ్యాహ్నం 3 గంటలకు ప్రీమియర్ కానుంది. అయితే తెలుగు ఓటీటీ వెర్షన్ రిలీజ్‌కు సంబంధించి మాత్రం ఎలాంటి అప్‌డేట్ ఇవ్వలేదు మేకర్స్. అయలాన్ 2 కూడా తెరకెక్కించనున్నట్టు కేజేఆర్ స్టూడియోస్, ఫాంటోమ్‌ఎఫ్ ఎక్స్ స్టూడియో ఇప్పటికే సంయుక్తంగా ప్రకటన కూడా చేశాయి. సీక్వెల్ కోసం ప్రత్యేకించి రూ.50 కోట్లు కేవలం వీఎఫ్ఎక్స్, సీజీఐ పనుల కోసమే ఖర్చుపెట్టబోతున్నట్టు కూడా ప్రకటించారు మేకర్స్. ఈ మూవీకి మ్యూజిక్ సెన్సేషన్, ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.

## సీనియర్ హీరోలలో వెంకటేష్‌దే హవా.. సంక్రాంతి తర్వాత సందడే సందడి



విక్టరీ వెంకటేష్ కెరీర్‌లో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ఓ మైలురాయిగా నిలిచింది. అనీల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ఏకంగా రూ.300 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టి ఇండస్ట్రీని ఆశ్చర్యపరిచింది. అప్పటివరకు 100 కోట్ల క్లబ్‌ను కూడా టచ్ చేయని వెంకీ, ఒక్కసారిగా ఇంత భారీ విజయం సాధించడంతో ఆయన స్టార్‌డమ్ ఒక్కసారిగా రెట్టింపు అయింది. గత సంక్రాంతి మొత్తం వెంకటేష్ గురించిన చర్చే సాగింది.ఇప్పుడు ఈ సంక్రాంతికి కూడా వెంకీ అభిమానులకు మరో ప్రత్యేక ట్రీట్ సిద్ధమవుతోంది. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రంలో వెంకటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. తొలుత గెస్ట్ రోల్‌గా అనుకున్న ఈ పాత్రను చిరంజీవి సూచనతో దర్శకుడు అనీల్ రావిపూడి పూర్తి స్థాయి కీలక పాత్రగా మలిచారు. దాదాపు 20 నిమిషాల నిడివితో డిజైన్ చేసిన ఈ పాత్ర సినిమాలో ప్రధాన ఆకర్షణగా నిలవనుందని సమాచారం. చిరంజీవి%-%వెంకటేష్ కాంబినేషన్‌లో ఒక ప్రత్యేకమైన సాంగ్ కూడా ఉండనుంది. కడుపుబ్బా నవ్వించే కామెడీ ట్రాక్‌తో పాటు మాస్ మసాలా సాంగ్‌లో ఇద్దరూ కలిసి స్టెప్పులు వేయనుండటంతో అభిమానుల్లో అంచనాలు పెరిగాయి. ఈ విధంగా వరుసగా రెండు సంక్రాంతుల్లో వెంకటేష్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఇదిలా ఉండగా, వెంకటేష్ కొత్త సినిమా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఇప్పటికే ప్రారంభమైంది. 'ఆదర్శకుటుంబం హౌస్ నెంబర్ 47' అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. తొలిసారి వెంకటేష్‌తో త్రివిక్రమ్ పని చేయడం, అలాగే 'మల్లీశ్వరి' వంటి చిత్రానికి రచయితగా ఉన్న త్రివిక్రమ్ హస్తం ఇందులో ఉండటం ఈ ప్రాజెక్ట్‌కు మరింత క్రేజ్ తీసుకొచ్చాయి. ఈ సినిమా 2026 ద్వితీయార్థంలో ప్రేక్షకుల ముందుకు రానుంది. మరోవైపు, సూపర్ హిట్ సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ 'దృశ్యం' ఫ్రాంచైజీ నుంచి పార్ట్ 3కు కూడా రంగం సిద్ధమవుతోంది. మలయాళంలో దర్శకుడు జీతూ జోసెఫ్ ఇప్పటికే 'దృశ్యం 3' షూటింగ్ పూర్తి చేయగా, బాలీవుడ్ వెర్షన్ కూడా త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో టాలీవుడ్ 'దృశ్యం 3'పై ఆసక్తి పెరుగుతోంది. మలయాళ వెర్షన్ నుంచి జీతూ జోసెఫ్ రిలీవ్ అయిన తర్వాత తెలుగు వెర్షన్‌పై కొత్త అప్‌డేట్ కొత్త ఏడాదిలో వచ్చే అవకాశం ఉందని సమాచారం.ఇప్పటికే 'దృశ్యం' సిరీస్‌లో వచ్చిన రెండు భాగాలు భారీ విజయం సాధించాయి. ముఖ్యంగా సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ జానర్‌కు తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. రెండో భాగం కోవిడ్ కారణంగా థియేటర్లకు రాకపోయినా, ఓటీటీలో మంచి టాక్ సొంతం చేసుకుంది. ఈ క్రమంలో వెంకటేష్ నుంచి రాబోయే సినిమాలు ఆయన కెరీర్‌ను మరింత ఎత్తుకు తీసుకెళ్లనున్నాయనే అంచనాలు బలంగా ఉన్నాయి.

## నాగార్జున వాయిస్ ఓవర్.. 'ఇట్లు అర్జున' టీజర్ రిలీజ్



అనీశ్, అనస్వర రాజన్ జంటగా నటిస్తోన్న చిత్రం ఇట్లు అర్జున. ఈ మూవీతో అనీశ్ హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. ఈ సినిమాకు మహేష్ ఉప్పాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని వాట్ నెక్స్ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో మొదటి సినిమాగా దర్శకుడు వెంకీ కుడుముల నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. అయితే ఈ టీజర్‌ను టాలీవుడ్ కింగ్ నాగార్జున వాయిస్ ఓవర్‌తో రూపొందించారు. నాగార్జున చేతుల మీదుగా రిలీజైన టీజర్ అభిమానులను ఆకట్టుకుంటోంది. టీజర్ చూస్తే భావోద్వేగాలతో కూడిన ప్రేమకథగా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా.. ఈ చిత్రానికి తమన్ సంగీతమందిస్తున్నారు.

## రోషన్ కనకాల మౌగ్లీ.. తొలి రోజే ఎన్ని కోట్లు వచ్చాయంటే?




రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్ జంటగా వచ్చిన తాజా చిత్రం మోగ్లీ 2025. సందీప్ రాజ్ డైరెక్షన్‌లో వచ్చిన డిసెంబర్ 13న ప్రేక్షకుల ముందుకొచ్చింది. తొలి రోజే నుంచే ఈ మూవీ పాజిటివ్ టాక్ తెచ్చుకుంటోంది. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. తొలి రోజే మౌగ్లీ కలెక్షన్ల పరంగా అదరగొట్టేసింది. ప్రపంచవ్యాప్తంగా మొదటి రోజే రూ.1.22 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ విషయాన్ని మూవీ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వెల్లడించింది. ప్రీమియర్స్‌తో కలిసి ఈ మొత్తం కలెక్షన్స్ సాధించిందని తెలిపింది. వైల్డ్ బ్లాక్‌బస్టర్ అంటూ పోస్టర్‌ను షేర్ చేసింది. అయితే మౌగ్లీ ముందు అనుకున్న ప్రకారం ఈనెల 12నే థియేటర్లలో రిలీజ్ కావాల్సి ఉంది. కానీ ఊహించని విధంగా బాలయ్య నటించిన అఖండ-2 బాక్సాఫీస్ బరిలో నిలిచింది. దీంతో ఒక్క రోజు ఆలస్యంగా మోగ్లీ ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈనెల 13న థియేటర్లలో రిలీజైంది. కాగా.. ఈ చిత్రంలో బండి సరోజ్ కుమార్, హర్ష చెముడు కీలక పాత్రలు పోషించారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,